తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 26.01.2025 | సంపుటి : 11 సంచిక : 198 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్










# విదేశాల్లోని ఇండియన్స్‌కు గ్యారంటీ?

విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల కు గ్యారంటీ ఏది? ఎవరు ఇస్తారు? ఆ భరోసా!అవును విదేశాల్లో 2024 సంవత్సరం లెక్కల ప్రకారం 35 మిలియన్ ల మంది జనం ఉంటున్నారు.ప్రపంచం మారుతున్నది.ఇందులో యూకె, మలేషియా,దక్షిణాఫ్రికా లు మొదటి స్థానం లో ఉంటాయి.కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, సింగపూర్, న్యూజీల్యాండ్ వంటి సాపేక్షముగా సులభంగా ఉద్యోగ వీసా ప్రక్రియలను కలిగి ఉన్న కొన్ని దేశాలు ఉన్నాయి. యూఏఈ లో సుమారు 35 లక్షల 54 వేలమంది మన దేశం లేబర్ పని చేస్తున్న పరిస్థితి ఉన్నది.ప్రపంచం లో ఉపాధి, చదువు వేటలో విదేశాలకు వెళ్లిన, వెళుతున్న ఇండియన్స్ కష్టాలు పెరుగుతున్నాయి. మన దేశం నుంచి భరోసా వారికి తగ్గుతున్నది. అక్రమ చొరు బాటు దారులుగా ముద్రపడి అవమానాల పాలు అవుతున్నారు. 50 లక్షల నుంచి కోటి రూపాయలకు పైగా అప్పులు చేసి, భూములు, ఆస్తులు అమ్మి, కుదువబెట్టి విదేశాలకు పోతున్నారు.జైలు పాలు అవుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు లేక, చదువులు సరిగా లేక తప్పని పరిస్థితి ఇది! కనీసం మంచి చదువులు చదువుకున్న వారికి నెలకు కనీసం 25 వేల జీతం లభించని పరిస్థితి మన దేశంలో ఉన్నది. అమెరికాలో పరిస్థితి మారుతున్నది.ప్రస్తుత లెక్కల ప్రకారం దాదాపు 50.34 లక్షల మంది మన ఇండియన్స్ జీవిస్తున్న పరిస్థితి ఉన్నది.




**అక్కడ కోట్ల రెవిన్యూ ఇస్తున్నారు!**

అక్కడ వ్యాపారాలు చేస్తూ, పన్నులు చెల్లిస్తూ లక్ష కోట్ల రెవెన్యూ ను అమెరికాకు, ఇటు ఇండియా కు కూడ సాధించి పెడుతున్నప్పటికి, అక్కడ అమెరికా లో ప్రెసిడెంట్ మారినపుడల్లా ఏదో ఒక కిరికిరి, అభద్రతా భావం మన వాళ్లలో తప్పడం లేదు!47 వ అమెరికా అధ్యక్షుడు గా ఎంపికైన డోనాల్డ్ ట్రంప్ ఈసారి అక్కడ పుట్టిన విదేశీ పిల్లల పౌరసత్వ హక్కులను హరించే నిర్ణయం తీసుకున్నారు. మన పీఎం మోడీ స్నేహం ట్రంప్ ముందు పని చేయలేదు.మన పీఎం మోడీ హాజరైన ప్రవాస భారతీయుల సమ్మేళనాలు అన్ని కూడ ఉత్తిత్తి వే అయిపోయాయి.మరో వైపు అమెరికా లో వ్యవసాయం ఆధార పడి ఉన్న మెక్సికో లేబర్ రాక పోకలను బంద్ చేస్తానంటాడు ట్రంప్!కోటి మంది దాకా బయటి లేబర్ మీదే అమెరికా వ్యవసాయం ఆధారపడి ఉన్నది. 1942 కు ముందు నుంచి ఇది ఉన్నది. ఇప్పటికే ట్రంప్ నిర్ణయం మీద కొన్ని రాష్ట్రాల ఆటార్నీ జనరల్లు ట్రంప్ నిర్ణయాల మీద అభ్యంతరం తెలిపారు.22 దేశాల వాళ్ళు కేసులు వేశారు అంటున్నారు. 150 ఏండ్ల కింది నుంచి అమలు అవుతున్న ఖానూన్ లను ట్రంప్ రద్దు చేస్తారు, ఎవరు అంగీకరిస్తారు, నో అంటున్నారు. మన దేశం లో ఊన్ అంటే ఆన్ అంటే బాంగ్లాదేశ్ చొరబాటు దారుల మీద మాట్లాడుతూ, వారు మన ఆడపిల్లలను ఎట్టుకెలుతారు అంటూ ఇటీవల ఝార్ఖండ్ ఎన్నికల సందర్భంగా నానా హంగామా చేసినారు, మన పీఎం మోడీ, మన హెూమ్ మంత్రి అమిత్ షా, తదితరులు, తాము అంద రినీ



తరిమి వేస్తాము, అన్నారు. మరో వైపు మహారాష్ట్ర ఎన్నికల్లోను ఇదే ప్రచారం చేశారు. ఇప్పుడు అక్కడ ఇటీవల బాలి వుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ మీద ఇంటికి దొంగతనానికి వెళ్లి దాడి చేసింది బాంగ్లాదేశ్ కు చెందిన చొరుబాటు దారుడే అని తేలింది!దీని మీద మనోళ్ళ చడి చప్పుడు లేదు!ఇతను బంగ్లా దేశం నుంచి ఇండియా లోకి ప్రవేశించి ఆరు నెలలు మాత్రమే కావస్తుంది, అని తేలింది! అక్రమంగా చొరుబాటు దారు లను రానీయకుండా జాగ్రత్తలు ఎవరు తీసుకోవాలి!అది కేంద్రం భాద్యత కాదా? దీనికి సమాధానం ఉండదు! అక్కడ అమెరికా లో అబ్కి బార్ ట్రంప్ కి సర్కార్ అంటూ గతంలో నినాదాలు ఇచ్చిన విషయం ను మన పీఎం మోడీ మర్చి పోతే ఎట్లా?ఇప్పుడక్కడ అమెరికా లో మన వాళ్ళు చాలా పరేషాన్ లో ఉన్నారు. ట్రంప్ మాటల తో, నిర్ణయాల వల్ల మన వాళ్ళ కు నిద్ర పట్టని పరిస్థితి ఉన్నది. పనామా మాదే అంటున్నాడు, ఆయన, పారిశ్రామిక హబ్ చేస్తాడట, చైనాకు సవాల్ విసురుతు న్నాడు. తర తరాల నిర్ణయాలను మార్చేస్తున్నాడు. పవర్ఫుల్ అమెరికా, స్ట్రాంగ్ అమెరికా, విన్ విన్ విన్, అంటున్నాడు.

**ట్రంప్ భయంతో సి డెలివరీకి!**

ట్రంప్ భయానికి పెద్ద ఎత్తున విదేశీ గర్భిణీలు అమెరికాలో నెలలు నిండకుండానే, డెలివరీ కోసం లైన్‌లు కడుతున్న వార్తలు వస్తున్నాయి. తల్లి, బిడ్డలకు ఇద్దరికీ ప్రమాదం చేకూర్చే సి డెలివరీ మంచిది కాదు అంటున్నారు.ట్రంప్ ఆలోచనలు ఎవరిని బెదిరింపుల కు గురి చేయాలని, ఎవరిని ఆయన బ్లాక్ మెయిల్ చేస్తున్నాడో అర్థం అయినా, అర్థం కాకుండా ఉండడం ఏమాత్రం సరికాదు! మన విదేశాంగ మంత్రి ని ట్రంప్ ప్రమాణం సందర్భంగా ముందు వరుసలో కూర్చుండ బెట్టారని, మన పీఎం మోడీని ప్రత్యేకంగా ఆహ్వాని స్తారని, గౌరవిస్తారని ఇంకా జనాన్ని భ్రమల్లో ముంచు డు మంచిది కాదు! ఇంకా ఇలాంటి ఎందుకు పనికి రాని మాటలు వ్యవహారాలు మాని, అసలు వాస్తవ పరిస్థితులకు రావాలి!ముందు అమెరికా లో ట్రంప్ నిర్ణయాల వల్ల అగమ్య గోచరంలో ఉన్న మన ఇండియన్స్‌కు, మన ప్రవాస భారతీయులకు ఆత్మ స్థైర్యం కల్పించే చర్యలు తీసుకోండి!యునైటెడ్ స్టేట్స్ ప్రపంచంలోని అతిపెద్ద భారతీయ జనాభా కు నిలయంగా ఉంది. 5.4 మిలయన్ ల మంది ఉన్నారు. ఇది దేశం జనాభాలో 345 మిలయన్లో సుమారు1.6 శాతం మందిని సూచిస్తుంది!అందుకే మనవాళ్ళు గ్యారంటీ అడుగుతు న్నారు! మెక్సికో బోర్డర్ లలో సైనికులను ఇప్పటికే ట్రంప్ పంపారు. అక్కడ ఎమర్జెన్సీ విధించేసారు. అవసరం అయితే మెక్సికో ను అమెరికా 51 వ జిల్లాగా ప్రకటించుకోండి, అనే ట్రంప్ మాటలు! 20 వేలమందిని అమెరికా లో ఉన్న ఇండియన్ చొరుబాటు దారులను వాపసు పంపించుతున్నారు. అక్కడి నిబంధ నల ప్రకారం చదువుతూ ఉపాధి చూసు కున్న వారు సైతం, తమ పనులు వదులుకుంటున్నారు. ఈ పరిస్థితి అమెరికాలో అటు భారతీయులను, ఇక్కడ మన దేశం లో అమెరికాలో ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబసభ్యులు పరేషాన్‌లో పడ్డారు!ఎవరు కోర్ట్ కు వెళ్లినా, ఎలాంటి ఆర్డర్ లు జారీ చేసినా, నా వాదన నాదే అనే మొండి తనంగా ట్రంప్ ఉన్నారు!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
సామాజిక, రాజకీయ విశ్లేషకులు
9951865223,

# షౌకత్ అలీఖాన్! నల్ల నేలకి షాన్!



షౌకత్ అలీ ఖాన్ ఒక అద్భుతమైన వ్యక్తి! మేధావి, విద్యాభివృద్ధికి మందమర్రి పట్టణానికి అయన చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయి.ఆయన పేరిట ఒక లైబ్రరీ ని ఏర్పాటు చేశారు. నిజానికి ఆయనే ఒక నడిచి వచ్చే, లైబ్రరీ! ఆయన ప్రతీ అడుగు విద్యాభివృద్ధి కోసమే ఉండేది! ఇప్పుడు ఆ అడుగు ఆగింది!ఊపిరి విడిచింది!అత్యంత విలువైన సమాజ హితం కోసం ఆ జ్ఞాపకాలను వదిలి వెళ్ళిపోయింది ఆ ఊపిరి!.గత ఐదు దశబ్దాలుగా మందమర్రి మాత్రమే కాదు, మంచిర్యాల, బెల్లం పల్లి, శ్రీరాంపూర్ నుంచి గోదావరిఖని వరకు అటు హైదరాబాద్‌లోను ఆయన ఎంతో మంది విద్యార్థు లను తీర్చి దిద్దిన చరిత్ర ఆయనకు ఉన్నది. ఒక ఉపాధ్యాయునిగా, లెక్చరర్‌గా, హెడ్ మాస్టర్, ప్రిన్సిపాల్‌గా ఆయన రాణించారు. ఎన్నో ఉత్తమ అవార్డులు పొందారు. క్రమశిక్షణ, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి, పెద్దలకు, గౌరవం,మర్యాద లాంటి వి ఆయనలో, ఆయన తీర్చి దిద్దిన విద్యార్థులలో నేటికీ కనిపిస్తుంది. గర్వం అనేది లేని గొప్ప మనిషి షౌకత్ అలీ ఖాన్ కు తోడు నీడగా ఆయన సతీమణి షఫీ కూడ తాము స్థాపించిన కె కె విద్యా విహార్ ద్వారా వేలాది మందికి, మంచి నాణ్యమైన విద్యను అందించి, పేరు, ప్రతిష్టలు సాధించారు. మందమర్రి లో ఎంఎం కళాశాల ఏర్పాటు కు, అందులో చదివిన విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించి, ఉన్నతమైన రిజల్ట్స్ ను సాధించారు. గ్రూప్స్ కోసం, మెడిసిన్, ఇంజినీరింగ్ సీట్స్ సాధించడం కోసం షౌకత్ అలీ,ప్రభుత్వ ప్రొఫెసర్ ఎండి.సుభాని లాంటి ఎంఎం కళాశాల ఫాకల్టీ టీం చేసిన కృషి ని ఎన్నటికీ మరచిపోలేము. షౌకత్ అలీ ఖాన్ నాకు మంచి మిత్రుడు, మా ఫ్యామిలీ ఫ్రెండ్ ఆయన జీవితం అంతా కేవలం చదువు, సంస్కారం కోసం మాత్రమే కాదు, జన హితం కోసం, సామాజిక చైతన్యం కోసం, అన్యాయం ను ఎదిరించే న్యాయం కోసం జరిగే ప్రతీ పోరాటం, ఉద్యమానికి అంకితం చేశారు. కోల్ బెల్ట్ లో మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు,షౌకత్ అలీ, న్యాయవాది ఎం డి.సందాని,తదితరులు కలిసి ఉపాధ్యాయ సంఘం ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమం లో అగ్రభాగాన నిలబడ్డారు. ఎన్నో విషయాలమీద షౌకత్ అలీ ఖాన్ పాఠశాలలో సెమినార్ లు జరిగేవి. క్లీన్ అండ్ గ్రీన్, పెద్దలకు రాత్రి పూట చదువులు లాంటి కార్యక్రమం లు విస్తృతంగా ఉండేవి. ఆయన చాలా రెస్ట్ లెస్ గా పని చేసేవారు!ఒకరకంగా చెప్పాలంటే షౌకత్ అలీ ఖాన్ ఒక పని రాక్షసుడు! తన చివరి ఊపిరి వరకు ఇతరుల యోగ క్షేమంల గురించి, తన వద్ద చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది సింగరేణి అధికారులుగా, ప్రభుత్వ అధికారులుగా సెటిల్ అయి, తాతలు, అమ్మమ్మలు, నానమ్మ లు అయినా వారితో టచ్ లో ఉంటూ వచ్చేవారు!పూర్వ విద్యార్థుల సమ్మేళనాలలో పాల్గొనే వారు! షౌకత్ అలీ లాంటి వ్యక్తిత్వం, మేధాశక్తి గల మనుషులు చాలా అరుదు!షౌకత్ భాయ్ ముఝే మాఫ్ కర్నా!నీ అంతిమ జనాజా, నా భుజం మీద మోసే అవకాశం నాకు రాలేదు! నీ చివరి చూపు కోసం కూడ రాలేదు! నిజానికి నీవు ఊపిరి వదిలిన విషయం ఇప్పుడే తెలిసింది. నా ఆరోగ్యం కాస్త బాగోలేదు! ఆ కారణం కావచ్చు! నాకు వెంటనే ఎవరు చెప్పలేదు! నీకు నా ఘన నివాళు లు!షఫీ భాభి కి, ఇద్దరు మీ కొడుకులకు ప్రగాఢ సంతాపం!నల్ల నేల లోని మందమర్రి లోని నీ అడుగు జాడలు చిరస్మరనీయం!ఆ కెకె విద్యావిహార్ పునాదుల్లో ఆప్ అభి జిందాహై!షౌకత్ భాయ్ అమర్ రహే!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# దిల్ మే ఆంఖ్... ఆంఖ్ మే దిల్లే!

దిల్కో ఆంఖో సే.. ఆంఖోంకో దిల్సే దేఖ్నే వాలే కభీ అప్నే లిఏ హి జీనా పసంద్ నహీ కర్తే. ఔరోన్ కె లిఏ జీనే మే హీ ఖుషి హెూతి హై. (గుండెను కళ్లతో.. కళ్ళను గుండెతో చూసే వాళ్లు, తమ కోసం తాము బతకడానికి ఇష్టపడరు. వాళ్లకు ఇతరుల కోసం జీవించడంలోనే సంతోషం ఉంటుంది. ఆ విషయం వాళ్లు ఇతరు లను తమ గుండెలనుంచి చూసినపుడు స్పష్టంగా ఎదుటి వాళ్ళ కు కనిపిస్తుంది. కండ్లు, గుండె రెండు మాట్లాడితేనే కదా ప్రేమ కనిపించేది. జీవితం ఎవరిదైనా సులభతరం కాదు!దానిని సులభత రం చేసుకోవాల్సిన ఉంటుంది!ఇదే జీవిత సత్యం!మనిషి ఎలా బతుకుతున్నాడో.. అనే దానికన్నా ఎవరి కోసం బతుకు తున్నాడు, ఎందుకోసం ఎవరి కోసం? అనేదే ముఖ్యం. ఇందులోనే అతని జీవితం దాగి ఉంది. రాత కాదది. అదే బండ మీది గీత!అప్పుడే మీరు జీవితంను జయించాననే తృప్తితో ఉంటారు! దానినే జీనా ఇసికా నామ్ హై. అంటాను. ఫికర్ మత్ కరో... అభి హమ్, జిందా హై!జిందగీ జిందాబాద్ హై. సదా ముస్కురాతే రహెూ! ఖుష్ రహెూ. లవ్ జిందగీ. లవ్ ఎవరీ వన్. డోంట్ ఫర్గెట్ ఇట్!...

ఎండి. మునీర్, 9951865223,

# దండకారణ్య హత్యాకాండపై స్పందిద్దాం

### అందువల్లనే 300 ఎన్‌కౌంటర్ హత్యలు

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఉన్న కోట్లాది విలువైన వనరులను బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం భారత ప్రభుత్వం దేశ మూలావాసులైన ఆదివాసీలపై అతి క్రూరంగా మారణకాండను కొనసాగిస్తూనే అదే విధంగా వారికి మద్దతుగా ఉద్యమిస్తున్న ఉద్యమకారులు కూడా అత్యంత కిరాతకంగా హత్య చేస్తూ దానికి ఆపరేషన్ కగార్ అనే పేరుతో లక్షలాది బలగాలతో మధ్య భారతాన్ని సరిహద్దు ప్రాంతంగా మారుస్తూ యుద్ధ స్థితిని కొనసాగిస్తుంది. ఇది గాజా,ఉక్రేయిన్ల స్థితిని దాటిపోయింది. మన పక్కన ఉన్న చత్తీస్‌ఘడ్‌లో ఆదివాసీల జీవితంపై భారత సైన్యం తీవ్రంగా దాడి చేస్తున్న విధానాన్ని మానమ్వాం గల మనుషులుగా ప్రజాస్వామ్యవాదులుగా అన్ని రాజకీయ పార్టీలు బిజెపి ప్రభుత్వం చేస్తున్న హత్యాకాండను నిలదీయడానికి ముందుకు రావాల్సిందిగా, తెలుగు రాష్ట్రాల్లోని హక్కుల సంఘాలన్ని కూడా ఈ పత్రికా ముఖంగా ప్రజలందరికి పిలుపునిస్తుంది. తెలంగాణ ఉద్యమంలో ఏవిధంగానైతే సంబంధ వర్గాలు కదిలి తెలంగాణను సాకారం చేసుకోగలిగామో, అదే విధంగా ఆదివాసీల హననాన్ని నిలువరించడానికి ఉద్యమాన్ని బతికించుకోవడానికి మన వంతు బాధ్యతగా ముందుకు రావాల్సిందిగా పిలుపునిస్తాన్నాం. ఏడాది కాలంగా మధ్యభారత, గోదావరి తీర అరణ్యాలలో సాగుతున్న కగార్ మారణ కాండల్లో ఇప్పటికే మరణించినవారిని వ్యక్తులుగా చెప్పడం కష్టమై 300 సంఖ్యతో ఇప్పటికే ఎన్‌కౌంటర్ పేరుతో హత్య గావించబడ్డారు. 1 జనవరి 2024 - 6 నెలల పాప మంగ్లీ సోడితో ప్రారంభమైన కగార్ ఎన్‌కౌంటర్ హత్యాకాండ గత ఏడాదితో 300 వరకు వస్తే, ఈ ఏడాది ప్రారంభంలో నెల పూర్తి కాకుండానే 50 సంఖ్యను దాటేసింది.



ఆపరేషన్ కగార్ అణచివేత చత్తీస్‌ఘడ్ అబూజ్‌మడ్ ప్రాంతంలో అందులో నారాయణ్‌పూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని మొత్తం 4 వేల కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇది కొనసాగుతుంది. ఇందులో 237 గ్రామాల్లో గోండు, మోరియా, అబూజ్ మరియు హల్బా తెగకు చెందిన 35 వేల మంది ఆదివాసీలు జీవిస్తున్నారు. ఇక్కడ ఇనుప ఖనిజం, గ్రాఫైట్,సున్నపురాయి, యురేనియంతో పాటు 28 రకాల 70 కోట్ల టన్నుల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఖనిజ వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పడానికే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 104 ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈ ఎం.ఒ.యు. ల ఒప్పందాలు 2005 నుంచి కొనసాగుతున్నాయి. కానీ ఇక్కడున్న ఆదివాసీలు జల్, జంగిల్, జమీన్‌పై ఆదివాసీలకే హక్కు ఉందని పోరాటం ద్వారా చేస్తున్నారు. రాజ్యాంగం, చట్టాలు కూడా వారికి అనుకూలంగానే ఉన్నాయి. 1996లో వచ్చినటువంటి పేసా చట్టం గ్రామ సభల తీర్మానమే అంతిమంగా చెబుతూ అడవిపై ఆదివాసీలదే హక్కు ఉందని బలంగా ప్రకటిస్తున్నది. కార్పొరేట్ల అభివృద్ధి కోసం దేశ మూలవాసులైన ఆదివాసీలను అదే విధంగా ప్రజాస్వామ్య విఫలతలోంచే తప్పనిసరై సాయుధ పోరాటం చేస్తున్న విప్లవకారులను పూర్తిగా అంతమోందించైనా సరే కార్పోరేట్లకు ఖనిజ సంపదను అప్పగించాలని ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరి స్తున్నది. అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో 650 పోలీసు క్యాంపులను 7 లక్షల పోలీసు బలగాలను 100లాది డ్రోన్‌లను పదుల సంఖ్యలో హెలికాప్టర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగిస్తూ ఆదివాసీల హననానికి మావోయిస్టుల నిర్మూలనకు యుద్ధం కొనసాగిస్తున్నాయి. ఇది ప్రజాస్వామిక దేశంలో ప్రజలు ఉద్యమకారులు ఏ విధంగానైనా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు అవకాశం ఉంది. ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడం కన్నా ఉద్యమాల అణచివేతనే పరిష్కారంగా భావిస్తూ ఇప్పటికి 50 ఏళ్ళుగా ఇప్పటికీ అణచివేతనే కొనసాగిస్తూ ఉద్యమ చరిత్రలోనే ఇప్పటికే 20 వేలకు పైగా ఎన్‌కౌంటర్ హత్యలను కొనసాగించాయి. కాని గతంలో ప్రభుత్వాలెప్పుడు కూడా అంతమొందిస్తాం హత్యలు చేస్తామని తేదీలు నిర్ణయించి బలగాలను దించి దాడి చేయడమనేది రాజ్యాంగ ప్రభుత్వాలుగా భావించలేము.

2005 నుండి సల్వాజుడుం పేరుతో వేలాది మంది ఆదివాసీలను రమణ్‌సింగ్ ప్రభుత్వం హత్య చేసింది. ప్రొ. నందిని సుందర్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రజాస్వామిక బాధ్యత వలన సల్వాజుడుం రద్దుకాబడింది. కాని అందులో పని చేసిన వారందరిని డిఆర్‌జి బలగాల పేరుతో కొత్త ఫోర్సుగా ప్రభుత్వంలో చేర్చుకున్నారు. సల్వా జుడుం తర్వాత 2009 లో ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రకటించబడింది. దీనితో సిఆర్‌పిఎఫ్ బలగాలతో పాటు డిఆర్‌జి బలగాలు కూడా ఆదివాసులపై దాడులు చేస్తూ హత్యాకాండను కొనసాగించాయి. అందులో భాగంగానే 2012లో జరిగిన బాసగూడ హత్యాకాండ, 2013 లో ఎడిసిమెట్టలో కూడా ఇటువంటి మారణకాండనే కొనసాగించారు. ఒక్కక్క ఎన్‌కౌంటర్ ఘటనలో 17 మంది ఆదివాసీలు మరణించారు. ఇందులో స్కూలుకు వెళుతున్న మైనర్ బాలురు 5గురు ఉన్నారు. దానిపై ఏర్పాటు చేసిన జస్టిస్ అగర్వాల్ ఏక సభ్య కమీషన్ కూడా ఇది ఎన్‌కౌంటర్ కాదని స్పష్టం చేసింది. 2011 నుండి ఆపరేషన్ గ్రీన్‌హంట్ రెండవ దశ అమలవుతూ వస్తుంది. ఈ కాలంలో ఆదివాసీల అక్రమ అరెస్టులు నిర్విరామంగా కొనసాగాయి. సుక్మా, దంతెవాడ, జగ్‌దల్‌పూర్, రాయపూర్ జైళ్ళన్నీ ఆదివాసీలతోనింపబడ్డాయి. అందరిపై ఉపా కేసులు నమోదు కాబడ్డాయి. చత్తీస్‌ఘడ్ ప్రత్యేక భద్రతా చట్టం కేస్ కూడా మోపబడింది. 2017 నుండి ఆపరేషన్ సమాధాన్ పేరుతో డ్రోన్‌లతో దాడి ప్రారంభించారు. ఈ స్థితిలోనే అక్కడ ఉన్నటువంటి జర్నలిస్టులకు పత్రికా స్వేచ్ఛ లేకుండా పోయింది. ఇది 1990లో అప్పుడున్న కలెక్టర్ ఎట్లయితే అడవిలోకెళ్ళి ఎవరు వార్తలు సేకరించినా గాని వారిని కాల్చి పారేయండని బహిరంగంగా మాట్లాడిన స్థితి నేడు అమలవుతున్నది. అందులో భాగంగానే చత్తీస్‌ఘడ్‌లో జరిగిన రహదారి అవినీతి కేసును బయటకు తీసినందుకు ముఖేస్ చంద్రాకర్ అనే యువ జర్నలిస్టును అత్యంత కిరాతకంగా గుండెను బయటకు తీసి కాలేయం నాలుగు ముక్కలుగా నరికి హత్య చేయడం అక్కడ ఎవరూ కూడా న్యాయం గురించి మాట్లాడొద్దని హెచ్చరించినట్లుగానే మనకు అర్థమవుతుంది. ఇది ఒక వైపు గతంలో ఉన్న ఐజి ఎస్‌ఆర్‌పి కల్లూరి కొనసాగించిన దాడినే నేడు ఉన్న ఐజి సుందర్ రాజ్ కొనసాగిస్తున్నాడు. కల్లూరి కాలంలో బిబిసి కాని అమ్నెస్టీ కాని చత్తీస్‌ఘడ్‌లో పర్యటించడానికి అవకాశం లేకుండా చేసి చత్తీస్‌ఘడ్ ఆవలకు నెట్టేసిన చరిత్ర వారికుంది. అప్పుడే ఎడిటర్స్ గిల్ట్ అనే సంస్థ ఇక్కడ వార్తా సేకరణ అనేది పూర్తి ప్రమాదకరంగా మారిందని ప్రకటించారు. ఆ స్థితి నుండి చత్తీస్‌ఘడ్ ప్రాంతంలో బస్తర్ టాకీస్ పేరుతో, బస్తర్ జంక్షన్‌ల పేరుతో య్యూట్యూబ్ ఛానల్లు అక్కడ జరుగుతున్న ఎన్‌కౌంటర్ దాడులను గాని హత్యాకాండలను గాని ప్రజలకు అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్లకు పూర్తిగా కొమ్ము కాస్తున్న డబుల్ ఇంజన్ సర్కాల్‌లు ముఖేష్ చంద్రాకర్‌ను హత్య చేయించారు.

జనవరి 1, 2024 నుంచి ప్రారంబమైన ఆపరేషన్ కగార్ 6 నెలల పాప మంగ్లీ సోడి నుంచి ప్రారంభమైంది. ఆమె బీజాపూర్‌జిల్లా మూద్దూం గ్రామానికి చెందిన పాప. పోలీసులు కాల్పులు జరిపి 6 నెలల పాపను చంపేసి ఎన్‌కౌంటర్‌గా ప్రకటిస్తారు. తల్లి ఎక్కడ నిజం చెబుతుందో అని బిడ్డ అంత్యక్రియలకు రానీయ కుండా దూరం పెడతారు. ఇది అక్కడ జరుగుతున్నటువంటి ఆపరేషన్ కగార్ యొక్క నిజ స్వరూపం. 7 ఫిబ్రవరి 2024 న గోందోడు గ్రామంలో ఎన్ కౌంటర్ ఒకరి మతి, చంద్రన్ అనే వ్యక్తి గోందోడు గ్రామంలో ముందే పట్టుకొని అతనిని రాత్రంతా తీవ్ర చిత్రహింసలకు గురి చేసి ఉదయం 6 గంటలకే కాల్చి చంపేసి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించారు. 24 ఫిబ్రవరి 2024 సుక్మ జిల్లా బూర్గులంకలో ఎన్ కౌంటర్ ఒకరి మతి చెందినట్లుగా ప్రకటించారు. ఇది సుక్మా జిల్లాకు చెందినవాడిగా అతన్ని కూడా ఇంటి దగ్గరే పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురి చేసి ఉదయం 6 గంటలకే కాల్చి చంపేసి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించారు. 19 మార్చి 2024 కోళ్ళమార్కలో జరిగిన ఎన్ కౌంటర్లో నలుగురు మరణించారని ప్రకటించారు. గఢ్చిరోలి జిల్లా ఐరి తాలుకా కోళ్ళమార్క్ అడవిలో నలుగురిని పోలీసులు ప్రాణాలతో పట్టుకొని విషం పెట్టి క్రూరంగా హింసించి ఉదయం 6 గంటలకు కాల్చి చంపి ఎప్పటిలాగే ఎదురుకాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించారు. శవాలను కూడా మాయం చేశారు. 27 మార్చి 2024 న బీజాపూర్ జిల్లా చీపురుబట్టి ఎన్ కౌంటర్ లో ఆరుగురు మరణించారు, అందులో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు. బీజాపూర్ జిల్లా చీపురుబట్టి గ్రామ సమీపంలో ఇద్దరు నిరాయుధంగా అర్థరాత్రి నిద్రిస్తున్న సమయంలో వారిని పట్టుకొని తీవ్రంగా చిత్రహింసలు పెడుతుంటూ గ్రామస్తులు తిరగబడ్డందుకు అందులో నుండి ఇద్దరు మహిళలపై అత్యాచారం చేసి, నలుగురిని చంపి ఈ ఎన్‌కౌంటర్‌లో 6 గురి చనిపోయినట్లుగా చిత్రించారు. 2 ఏప్రిల్ 2024 బీజాపూర్ కోర్చిల్ ఎన్కౌంటర్ 13 మందిని ఎన్‌కౌంటర్ చేశారు. ఇందులో ముగ్గురు మాత్రమే ఎదురుకాల్పుల్లో చనిపోయారు. మిగతావారు నిరాయుధంగా దొరికిన గ్రామస్తులు, మావోయిస్టులు. 6 ఏప్రిల్ 2024, బీజాపూర్ జిల్లా ఊసూర్ కర్రెగుట్ట ఎన్ కౌంటర్ లో ముగ్గురు మరణించినట్లుగా ప్రకటించారు. 16 ఏప్రిల్ 2024 కాంకేరి జిల్లా చోటా బెటియా పోలీస్ స్టేషన్ పరిధిలో కల్పర్ అపటోలా అడవిలో జరిగిన ఎదురు కాల్పులు జరిగాయి. అందులో 29 మంది మరణించారు. అందులో 15 మంది మహిళలు, 14 మంది పురుషులు మరణించారు. పోలీస్ ఎదురు కాల్పులలో 12 మంది మరణించారు. గాయాలతో దొరికిన ఆరుగురిని పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. అంతేకాక మరో 11 మందిని వెంటాడి పట్టుకొని ఊళ్ళో ఉన్న అమరుల స్తూపం వద్దకు తీసుకెళ్ళి ఒక్కొక్కరిని కాల్చి చంపారు.30 ఏప్రిల్ 2024 టెకెమెటా %-% కాకూర్ ఎన్ కౌంటర్, 10 మంది హత్య. మే 10 న ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగులూరులో ఎన్ కౌంటర్ - 12 మంది మతి. వీళ్లందరూ గ్రామస్థులేనని ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీసోరి బీజాపూర్ కలెక్టర్ వద్దకు ఆదివాసి మహిళలను తీసుకువెళ్లి నిలదీస్తున్న వీడియో మన ముందుకు వచ్చిన నేపథ్యంలో ఇది బూటకపు ఎన్ కౌంటర్ గా భావిస్తున్నాం. మే 13 న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో 2 చిన్నపిల్లల మతి. ఇంకా ఎన్‌కౌంటర్ హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్‌కౌంటర్ అంటే గంటో రెండు గంటలు కాదు, రెండు నుంచి ఐదు రోజులుగా ఎన్‌కౌంటర్ హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. 10 నుంచి ప్రారంబమవుతున్న హత్యాకాండలు 50 వరకు వెళుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రఘునాథపాలెంలె ఆరుగురు, ములుగు జిల్లా చల్పాక ఎన్‌కౌంటర్‌లో ఏడుగురుతో పాటు ఇప్పటికి తెలంగాణలో 26 మంది హత్యగావించబడ్డారు. ఇలా చత్తీస్‌ఘడ్ ప్రాంతంలోనే కాక తెలంగాణ ప్రాంతంలో కూడా కగార్ హత్యాకాండ ఎన్‌కౌంటర్ రూపంలో కొనసాగుతుంది. 50 ఏళ్ళుగా ఎన్‌కౌంటర్ హత్యలు ప్రభుత్వ హత్యలుగానే హక్కుల సంఘాలు ప్రకటిస్తున్నాయి.. ఆ విధంగానే నిజనిర్ధారణ నివేదికలు కూడా ప్రజలకు అందిస్తున్నాయి. కానీ ఆపరేషన్ కగార్ హక్కుల సంఘాలను కగార్ హత్యాకాండలపై నిజ నిర్ధారణలు చేసే అవకాశం కల్పించకుండా పూర్తి నిర్బంధాన్ని అమలు చేస్తూ ఏకపక్షంగా ఎన్‌కౌంట్ల పేరుతో హత్యలను కొనసాగిస్తున్నారు. నిజమైన ఎన్‌కౌంటర్లయితే నిజనిర్ధారణలు చేయడానికి ఎందుకు ప్రభుత్వాలు భయపడుతున్నాయి. దీంతోనే మనకర్థమవుతుంది ఆదివాసీలను ఉద్యమకారులను పట్టుకొని చిత్రహింసలకు గురి చేసి ఎన్‌కౌంటర్లుగా ప్రకటిస్తున్నారు. అందు వలనే ఈ జరిగిన 300పైగా ఎన్‌కౌంటర్ హత్యలన్నింటిని కూడా ప్రభుత్వ హత్యలుగానే మనందరం పరిగణించాలని ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయడానికి దాని పేరుతో జరుగుతున్న హత్యాకాండలను నిలువరించడానికి మన వంతుగా బాధ్యత పడదామని దీనికి ప్రజలు ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదులు కలిసి రావాలని హక్కుల సంఘాలుగా పిలుపునిస్తున్నాం. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపివేయాలి, దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడం కోసం ఎంఒయులను కుదుర్చుకొని కొనసాగిస్తున్న హత్యాకాండలను వెంటనే నిలిపివేయాలి. ఎంఒయులను రద్దు చేయాలి, ఏడాది కాలంగా జరిగిన, జరుగుతున్న అన్ని ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి.

ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌర హక్కుల సంఘం



## గణతంత్ర దినోత్సవం

పాశవిక మను ధర్మశాస్త్రాన్ని
పాతాళానికి తొక్కి
పగిలిన జీవితానికి
ప్రాణం పోసిన రోజు
వికృత కట్టుబాట్లను
విడిచి పెట్టేలా చేసి
విద్యకు ప్రాధాన్యమిచ్చిన రోజు
అందని చుక్కలని
ఆకాశము నుంచి తెంపి
భూమి పుత్రులను
చుక్కల్లా మెరిపించిన రోజు
మనుధర్మపు గుండెల్లో
గుబులు పుట్టించి మనువాదుల
దుర్మార్గాలను ఆపిన రోజు
సతీ సాంప్రదాయాలను
చావు దెబ్బ కొట్టి స్త్రీలకు
స్వేచ్ఛ ప్రపంచాన్ని
పరిచయం చేసిన రోజు
సర్వ ప్రాణులకు
సమానంగా జీవించడానికి
ఆశయాలకుప్రాణం పోసి
హక్కులు కల్పించిన రోజు
కులతత్వాన్ని కూకటి వేళ్ళతో
పెకిలించి సమానత్వాన్ని
సమాజం లో నిలబెట్టిన రోజు
అసమానత వ్యూహాలను
అడుగుకు తొక్కి సమానత్వాన్ని
సమాజానికి అందించిన రోజు
అడుగడుగునా అణచివేతకు గురైన
ప్రాణులకు అంబరం వరకు
ఎదిగే స్వేచ్ఛా రెక్కలను
ఇచ్చి ఎగరేసిన రోజు
వర్ణ ధర్మ వ్యవస్థకు
చరమగీతం పాడి
ప్రాథమిక హక్కులను
ప్రసాదించిన రోజు
దౌర్భాగ్యపు దోపిడీ
వ్యవస్థను కూల్చి
సామాజిక న్యాయానికి
పురుడు పోసిన రోజు
మనుస్మృతి రోగానికి
శస్త్ర చికిత్స చేసి
రాజ్యాంగపు రక్షణ
కవచమై
సమాజాన్ని
నిలబెట్టిన రోజు



నెరువట్ల చైతన్య
94014707
కరీంనగర్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
26.01.2025




## నేడు నాలుగు పథకాలకు
# శ్రీకారం

### కొడంగల్ నుంచి ప్రారంభించనున్న సీఎం రేవంత్

**అర్హుల్లో ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు చోటు దక్కొద్దు**

**గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక**

**పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష**

**గ్రామానికో అధికారి చొప్పన పథకాల అమలుకు ఆదేశాలు**



హైదరాబాద్(జనంసాక్షి):గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ

మిగతా 4లో..

పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి
### సీఎం రేవంత్ అభినందనలు
4లో

ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా
### భారతదేశం వర్ధిల్లాలి
దేశ ప్రజలకు సీఎం రేవంత్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## వందేళ్ల అవసరాలకు తగ్గట్లు 'ఉస్మానియా' నిర్మాణం

**ఆసుపత్రికి 31న ముఖ్యమంత్రి శంకుస్థాపన**
**ఏర్పాట్లపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**

హైదరాబాద్(జనంసాక్షి):రానున్న వందేళ్ల అవసరాలకు తగినట్లు పూర్తి ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణానికి సంబంధించి ఏ విషయంలోనూ రాజీపడొద్దని అధికారులకు సూచించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి

మిగతా 4లో..

## ఇది తెలంగాణ ప్రజలకు అవమానం

**పద్మ పురస్కారాల్లో వివక్షపై సీఎం రేవంత్ అసంతృప్తి**
**ప్రధానమంత్రి మోదీకి లేఖ రాయాలని యోచన**

హైదరాబాద్(జనంసాక్షి): పద్మ పురస్కారాల్లో తెలంగాణకు అవమానం జరిగిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దర్ (పద్మవిభూషణ్), చుక్కా రామయ్య (పద్మభూషణ్), అందెశ్రీ (పద్మభూషణ్), గోరటి వెంకన్న (పద్మశ్రీ), జయధీర్

మిగతా 4లో..



## ప్రపంచానికి మనమే నాయకులం

### ఈ గణతంత్ర దినోత్సవం మరింత ప్రత్యేకమైంది

**రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది:రాష్ట్రపతి ముర్ము**
**మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని వెల్లడి**

న్యూఢిల్లీ(జనంసాక్షి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. "ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోంది. అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలి. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం" అని రాష్ట్రపతి తెలిపారు.

గణతంత్ర దినోత్సవం వేళ..
## 30 మందికి పద్మ అవార్డులు

### ప్రకటించిన కేంద్రం.. అందించనున్న రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ(జనంసాక్షి):గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. పద్మశ్రీ అవార్డులు ప్రకటించిన వారిలో జోనస్ మాశెట్టి (వేదాంత గురు) – బ్రెజిల్, హర్వీందర్‌సింగ్ (పారాలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్) – హరియాణా, భీమ్ సింగ్ భవేష్ (సోషల్‌వర్క్) – బిహార్, పి.దక్షిణా మూర్తి (డోలు విద్వాంసుడు)– పుదుచ్చేరి, ఎల్.హాంగ్‌థింగ్ (వ్యవసాయం–పండ్లు)– నాగాలాండ్,బేరు సింగ్ చౌహాన్ (జానపద గాయకుడు) – మధ్యప్రదేశ్,షేఖా ఎ.జె. అల్ సబాహ్ (యోగా)– కువైట్,నరేన్ గురుంగ్ (జానపద గాయ కుడు) – నేపాల్,హరిమన్ శర్మ (యాపిల్ సాగుదారు) – హిమాచల్ ప్రదేశ్, జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్ (సామాజిక కార్యకర్త)– అరుణాచల్ ప్రదేశ్, విలాస్ దాంగ్రే (హోమియోపతి వైద్యుడు) – మహారాష్ట్ర,వెంకప్ప అంబాజీ సుగటేకర్

మిగతా 4లో..

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్‌ట్యాప్

**ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు**

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన

మిగతా 4లో..

## జయహో హైడ్రా






పోచారంలో అక్రమ కట్టడాల కూల్చివేతపై ప్రజల హర్షాతిరేకాలు
సీఎం రేవంత్,హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటాలకు పాలాభిషేకం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి దివ్యానగర్‌లో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడి లేఅవుట్స్‌లో రహదారికి అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడలను సిబ్బంది కూల్చివేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దివ్యానగర్ లేఅవుట్స్‌ను పరి శీలించారు. అక్రమ కట్టడాల నిర్మాణంపై ఆరా తీశారు. అధికారులు సర్వే చేసి ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మించారని గుర్తించారు. తాజాగా శనివారం వాటి కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థానికుల్లో హర్షం వ్యక్తం చేశారు. ఈ గోడ వల్ల తాము ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని ఎట్టకేలకు సీఎం రేవంత్, హైడ్రా పుణ్యమా అని అక్రమ కట్టడం తొలగించారని సంబరాలు చేసుకుంటూ సీఎం, రంగనాథ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.ఇలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలని కోరారు.



ముంబై దాడి ప్రధాన సూత్రధారి తహవూర్ రాణా అప్పగింతకు
## అమెరికా గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ(జనంసాక్షి):2008 నవంబర్ 26న జరిగిన ముంబైపై దాడి యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దాడి భయంతో ఎక్కడికక్కడ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. 166 మందిని బలిగొన్న భయానక దృశ్యాన్ని నేటికీ ఆ దాడిలో బాధిత కుటుంబాలు మరిచిపోలేకపోతున్నాయి.

మిగతా 4లో..



## అట్లైతే రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వం

**పథకానికి 'ఇందిరమ్మ' పేరు పెడితే ఊరుకునేదిలేదు**
**కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫోటో ఉండాల్సిందే**
**కేంద్ర మంత్రి బండి సంజయ్**
**బీజేపీలో చేరిన కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు**

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి ఫోటో పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో

మిగతా 4లో..

కేంద్రమంత్రి బండిసంజయ్‌వి
## దిగజారుడు రాజకీయాలు

**ఆయన ఇందిరమ్మ త్యాగాన్ని అవమానిస్తున్నారు**
**ఆమె ముందు మీరు, మోదీ ఎంత!**
**పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం**



హైదరాబాద్(జనంసాక్షి): ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కేంద్రమంత్రి బండి సంజయ్‌కి పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మహేష్‌కుమార్‌గౌడ్ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ప్రధానమంత్రి ని గౌరవిస్తాం. ఇంధిరమ్మ త్యాగం ముందు మీరు, మీ మోదీ ఎంత. ఇంధరమ్మను బండి సంజయ్ అవమానిస్తున్నారు.బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని రేపు నాలుగు పథకాలు ప్రారంభించి మరోసారి నిరూపించుకోబోతున్నాం. రేపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పండుగ జరుపుకోవాలి. పదేళ్లలో బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇండ్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుతో అయినా గత పాలకులకు కనివిప్పు కలగాలి.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల అనుచరులకే సంక్షేమ పథకాలు వచ్చాయి. మా ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలే లబ్ధిదారుల లిస్ట్‌లో పేరు లేదని ఫిర్యాదు చేస్తున్నారు. మేం ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదు. తప్పు చేస్తే మాత్రం చర్యలు తప్పవు'అని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు.

మిగతా 4లో..

## స్ఫూర్తివంతమైన చిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది

**మంత్రి కోమటిరెడ్డి**




హైదరాబాద్(జనంసాక్షి):అర్థవంతమైన కథతో ప్రేక్షకుల ముందుకొచ్చే చిత్రాలకు తప్ప కుండా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. భారీ బడ్జెట్‌తో సినిమా తీశామని, టికెట్ ధరలు, అదనపు షోల అనుమతి కోసం కాకుండా కథాబలం ఉన్న చిత్రాలపై సినీ పరిశ్రమ దృష్టి సారించాలని సూచించారు. అలాగే వెంకటేశ్


మిగతా 4లో..



నిర్మించే ముందు అన్నీ సరిచూసుకునే
## బాధ్యత లేదా?

**వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు?**
**నిర్మా సంస్థ ఆఫ్కాన్స్ ప్రతినిధులను ప్రశ్నించిన కాళేశ్వరం కమిషన్**

హైదరాబాద్(జనంసాక్షి): ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి



గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్ప గింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి

మిగతా 4లో..

### 12మంది తెలంగాణ పోలీసులకు కేంద్ర పురస్కారాలు
పోలీస్ విశిష్ట సేవా మెడల్స్ ప్రకటన
4లో

అదనపు న్యాయమూర్తులుగా
### నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం
4లో

### మరో నలుగురు బందీలు విడుదల
రెడ్‌క్రాస్‌కు అప్పగించిన హమాస్
ప్రతిగా 100కు పైగా పాలస్తీనియన్లను విడిచిపెట్టనున్న ఇజ్రాయెల్
4లో

## గల్ఫ్ ఆఫ్ మెక్సికో.. ఇక 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'

### మార్చినట్లు ప్రకటించిన ట్రంప్ అంతర్గత విభాగం

**అలస్కన్ శిఖరం డెనాలిని మౌంట్ మెకిన్లీగా మార్పు**



న్యూయార్క్(జనంసాక్షి):అగ్రరాజ్యంలో అధికారం చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం పాలనలో జోరు పెంచింది. గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును అధికారికంగా గల్ఫ్ ఆఫ్ అమెరికా గా మార్చినట్లు ప్రకటించింది.దీంతో పాటు అలస్కన్ శిఖరం డెనాలిని మౌంట్ మెకిన్లీగా పేర్కొంది.'అధ్యక్షుడి ఆదేశాల మేరకు గల్ఫ్ ఆఫ్ మెక్సికో ఇప్పుడు అధికారికంగా గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారింది. ఉత్తర అమెరికాలోని ఎత్తైన అలస్కన్ శిఖరం డెనాలిని మౌంట్ మెకిన్లీగా మార్చాం. ఈ మార్పులు అగ్రరాజ్యం అసాధారణ వారసత్వాన్ని కాపాడటంతో పాటు గల్ఫ్ ఆఫ్ అమెరికా చరిత్రను భవిష్యత్ అమెరికన్లు సంబరంగా జరుపుకుంటారు' అని ట్రంప్ అంతర్గత విభాగం ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, పేరు మార్పును సూచించాలని జియోలాజికల్ సర్వేకు ట్రంప్ ఆదేశాలు జారీచేసినప్పటికీ అంతర్జాతీయంగా ఇది

మిగతా 4లో..

### ఎక్కువమంది పిల్లల్ని కనండి
అమెరికన్లకు పిలుపునిచ్చిన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్
వార్త 4లో



సుడాన్‌లో ఆసుపత్రిపై
## డ్రోన్ దాడి

**దుర్ఘటనలో 30 మంది మృతి**

సుడాన్(జనంసాక్షి):ఆఫ్రికాలోని సంక్షుభిత సుడాన్ లోని ఓ ఆసుపత్రిపై భారీ దాడి జరిగింది. దార్ఫర్ ప్రాంతంలో ఎల్–ఫషేర్‌లోని ఓ ఆసుపత్రిపై డ్రోన్ దాడి జరగడంతో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. అత్యవసర సేవలు అందిస్తోన్న ఆ కేంద్రం ఇప్పుడు ధ్వంసమైందనివైద్యవర్గాలువెల్లడించాయి.

మిగతా 4లో..

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 26.01.2025

## ఇది తెలంగాణ ప్రజలకు అవమానం

తిరుమలరావు (పద్మశ్రీ) వంటి ప్రముఖులను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకవడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రులు, అధికారులతో జరిగిన సమావేశంలో ఈ అంశంపై ముఖ్యమంత్రి ఎ..రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణకు పద్మ పురస్కారాల్లో జరిగిన అన్యాయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయాలనే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారు. తెలంగాణ సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్నలను గుర్తించకపోవడం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలిగించడమేనని సీఎం పేర్కొన్నారు. 139 మందికి పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కనీసం అయిదు పురస్కారాలు ప్రకటించకపోవడంపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్(జనంసాక్షి):** పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఎంపికైన ప్రముఖులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, సినిమా రంగంలో తనదైన ముద్ర వేసిన నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్, ప్రజా వ్యవహారాల విభాగంలో మంద కృష్ణ మాదిగకు, కళలు, సాహిత్యం, విద్యా విభాగాల్లో కే.ఎల్.కృష్ణ, మాడుగుల నాగఫణిశర్మ, దివంగత మిర్యాల అప్పారావు, రాఘవేంద్రాచార్య పంచముఖిలకు పద్మశ్రీ పురస్కారాలు దక్కడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. తాము ఎంచుకున్న రంగంలో చేసిన కృషి.. అంకితభావమే వారిని దేశంలోని ఉన్నత పురస్కారాలకు ఎంపికయ్యేందుకు కారణమయ్యాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలి

**దేశ ప్రజలకు సీఎం రేవంత్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని అందుకు మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా మహిళల సాధికారత కోసం వారికి ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సహాయాన్ని రూ.10 లక్షలకు పెంపు వంటి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాల భర్తీ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. వీటికి తోడు మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతోందన్నారు.గణతంత్ర దినోత్సవ శుభదినాన ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషకరమైన పరిణామమని అన్నారు.

## 12మంది తెలంగాణ పోలీసులకు కేంద్రపురస్కారాలు

### పోలీస్ విశిష్ట సేవా మెడల్స్ ప్రకటన

**హైదరాబాద్(జనంసాక్షి):**స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందులో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది. ఈ పతకాలలో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) మెడల్స్ దక్కాయి. అలాగే తెలంగాణ నుంచి పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఇక ఏపీ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కడాలి అర్జున రావు, వార్డర్ ఉంద్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతాలకు ఎంపికయ్యారు.

### పండగ వాతావరణంలో

## పథకాల ప్రారంభం

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు**

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు.

### ముంబై దాడి ప్రధాన సూత్రధారుడు తహవూర్ రాణా

## అప్పగింతకు అమెరికా గ్రీన్‌సిగ్నల్

నాటి ఈ ఘటనలో దోషిగా తేలిన పాకిస్థాన్ సంతతికి చెందిన ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది. ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక నిందితుడిని భారతదేశానికి అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. తనను భారత్ కు అప్పగించకుండా అడ్డుకోవాలంటూ నిందితుడు తహవుర్ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో రాణా దోషిగా తేలిన నేపథ్యంలో నేరస్థుల అప్పగింత నుంచి మినహాయింపు పొందలేదని స్పష్టం చేసింది. తహవుర్ రాణాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. అయితే, రాణా కోర్టును ఆశ్రయించడంతో అప్పగింత వ్యవహారం వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే పలు కోర్టుల్లో వేసిన పిటిషన్లు కొట్టివేయడంతో చివరి ప్రయత్నంగా రాణా అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తాజాగా సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో రాణాను భారత్‌కు అప్పగించడం ఖాయమని అమెరికా న్యాయ నిపుణులు చెబుతున్నారు.



# నేడు నాలుగు పథకాలకు శ్రీకారం

ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపి ణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగ వద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికా రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాఛనంగా ప్రారం భించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మం డలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకా నికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండల స్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారు లకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు ప్రక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వందేళ్ల అవసరాలకు తగ్గట్లు ‘ఉస్మానియా’ నిర్మాణం

నిర్మాణానికి ఈ నెల 31న ముఖ్యమంత్రి శంకుస్థా పన చేయనున్నారు. ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు బోధన సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులకు వేర్వురుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోనూ పూర్తి నిబంధనలు పాటించాలని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణంపై మంత్రి సీఎం సలహాదారు ఇతర ఉన్నతాధి.కారులతో ముఖ్యమంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాలు, పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి. ఆసుపత్రికి రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండాలి. అవసరమైన చోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలి. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు, విజిటర్స్ వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలి. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీపీలు నిర్మించాలి. కొన్ని సందర్భాల్లో ముఖ్యంగా పిల్లలు విదేశాల్లో స్థిరపడిన వారు వచ్చేందుకు రెండు మూడు రోజులు పడుతోందని.. అప్పటి వరకు మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ సదుపాయాలతో నిర్మాణాలు ఉండాలి.అవయవాల మార్పిడి.. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌లు వినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం కూడా చేపట్టాలి. ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలే తప్ప ఆసుపత్రికి వచ్చామన్న భావన రాకుండా తీర్చిదిద్దాలి. ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు చేర్పులను సూచించారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్

ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీపీ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడించారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్ నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు..

## మరో నలుగురు బందీలు విడుదల

**జెరూసలెం(జనంసాక్షి):** గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. నలుగురు మహిళా బందీలను శనివారం హమాస్ విడుదల చేసింది. ఆ నలుగురి పేర్లు కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, నామా లెవి, లిరి అల్బాజ్. ఇందుకు ప్రతిగా 100కు పైగా పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది ప్రస్తుతం విడుదలైన వారు మహిళా సైనికులు. గాజా సరిహద్దుకు సమీపంలోని నహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి వారిని 2023, అక్టోబర్ 7న హమాస్ బంధించి తీసుకెళ్లింది. 477 రోజులుగా వారు ఆ గ్రూప్ చెరలోనే మగ్గిపోయారు. తాజాగా ఆ నలుగురిని మిలిటరీ యూనిఫామ్‌లో తీసుకొచ్చి, రెడ్‌క్రాస్‌కు అప్పగించగా.. వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్తున్న వాహనం గాజాను వీడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.కాల్పుల విరమణ ప్రారంభమైన తొలి రోజు ముగ్గురు మహిళా బందీలను హమాస్.. వందకు పైగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందంలో తమ చెరలో ఉన్న 94 మంది బందీల్లో 33 మందికి హమాస్ స్వేచ్ఛ కల్పించనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనియులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది.



## కేంద్రమంత్రి బండివి దిగజారుడు రాజకీయాలు

కాగా, ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా కేంద్రం ఇవ్వదంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ‘ప్రధానమంత్రి ఆవాస్ యోజన’ పేరు పెడితేనే నిధులిస్తామంటూ తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వం.. మేమే ముద్రించి ప్రజలకు రేషన్‌కార్డులు ఇస్తామని బండి సంజయ్ చెప్పారు.కరీంనగర్‌లో మేయర్, కార్పొరేటర్లు బీజేపీలోకి చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధి గుర్తించి బీజేపీలో చేరడం సంతోషమన్నారు బీఆర్ఎస్ హయాంలో చాలా ఇబ్బందులు పెట్టారు. రాజకీయ ఒత్తిళ్లతో బీఆర్ఎస్‌లో ఉన్న సునీల్‌రావు కూడా ఏం చేయలేకపోయారు. నేను హైదరాబాద్‌లో మీటింగ్‌లో గొడవ చేసిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చాక నిధులు విడుదల చేశారని బండి సంజయ్ చెప్పారు.

## స్ఫూర్తివంతమైన చిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది

నటించిన ‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రంపై మంత్రి కోమటిరెడ్డి ప్రశంసలు కురిపించారు. చిన్న చిత్రంగా విడుదలై భారీ చిత్రాలతో సమానంగా వసూళ్లు సాధించిందన్నారు. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా ఎస్పీ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన ‘లవ్ యువర్ ఫాదర్’ చిత్ర టీజర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నటీనటులు, దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులకు అభినందనలు తెలిపారు.

## సుడాన్‌లో ఆసుపత్రిపై డ్రోన్ దాడి..

2023 ఏప్రిల్ నుంచి సూడాన్‌పై పట్టు కోసం సైన్యం పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు పోరు కొనసా గిస్తున్నాయి. అయితే ఏగ్రూప్ ఈ చర్యకు పాల్పడిందో తెలియాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

### అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.



# అట్లైతే రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వం

5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. “రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా... 2014 నుండి నేటి వరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఓయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు? ఆచరణలో ఎన్ని పెట్టబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి” అని సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు, వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారందరినీ బీజేపీలో సాదరంగా ఆహ్వానిస్తూ బండి సంజయ్ కాషాయ కండువా కప్పారు. కేంద్రం నుండి నిధులు తెచ్చినా గత 10 ఏళ్లుగా ఏనాడూ బీఆర్ఎస్ నన్ను పిలవలేదని స్మార్ట్ సిటీ పైసలు రాకుండా నేను కొట్లాడి తెస్తే, నన్ను పిలవకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే నేను కొట్లాడితేనే ఆ నిధులను కేసీఆర్ మంజూరు చేశారు. ఇంత కష్టపడ్డా, నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా ఇబ్బంది పెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులవల్లే కరీంనగర్ లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు నిన్నటి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మీటింగ్ తో అర్థమైందన్నారు.బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయాయి. బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తోంది. కేసీఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు. రేవంత్ రెడ్డి గురువు కేసీఆరే. అందుకే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, ఫాంహౌజ్ సహా స్కాంలన్నీ మరుగునపడ్డాయి. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ రేపే అరెస్ట్ అంటూ.. నెల రోజులు ఊదరగొట్టి ఏం సాధించారన్నారు. కేటీఆర్ అరెస్ట్ కు అన్ని ఆధారాలున్నాయని సీఎం చెప్పిన తరువాత కూడా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?. కేసీఆర్ ఢిల్లీలో కప్పం కట్టగానే ఈఫార్ములా కేసును అటకెక్కించారు. గ్రీన్ కో వంటి సంస్థలను భయపెట్టడంవల్ల ఏం లాభం?. గ్రీన్ కో సంస్థ నుండి కాంగ్రెస్ పార్టీకి చందాల రూపంలో పైసలు ముట్టాయి. పార్టీ చందాల పేరుతో పైసలు తీసుకుని మళ్లీ ఆ సంస్థనే ఇబ్బంది పెట్టడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందక చస్తున్నా పట్టించుకోరు. పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించరు. గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే కేంద్రం నిధులే కారణం అని కేంద్రం నిధులిస్తే దొబ్బిపోతున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుండే నిధులు తెచ్చి కార్పొరేషన్ ప్రజలందరికీ 24 గంటలపాటు నీళ్లందిస్తాం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారు తెలిపారు. బిజెపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఆఫ్ మెక్సికో.. ఇక గల్ఫ్ ఆఫ్ అమెరికా

సాధ్యం కాదని తెలుస్తోంది.ఎత్తైన అలస్క శిఖరాన్ని గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు విలియం మెకిన్లీ గౌరవార్థం ‘మౌంట్ మెకిన్లీ’ అని పిలిచేవారు. ఆ తర్వాత 1975లో రాష్ట్ర అభ్యర్థన మేరకు డెనాలి (కోయుకాన్ భాషలో ‘ఎత్తు’ అని అర్థం)గా మార్చారు.అధికారం చేపట్టాక గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు మారుస్తానని ట్రంప్ తొలుత మార్ ఎ లాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిపాదించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని పలుమార్లు పునరుద్ఘాటించారు. ఇటీవల బాధ్యతల స్వీకరణ అనంతరం గల్ఫ్ ఆఫ్ అమెరికా (ఉబీశ్రీట నీట ఎవతీతిఇజీ)గా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యుత్తమ, శక్తిమంతమైన దేశంగా దాని స్థానాన్ని అది పొందిందని వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలి నుంచి వ్యతిరేకిస్తోంది. ఇటీవల ఆ దేశాధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ.. 1607లో గల్ఫ్‌ఆఫ్ మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లను చూపించారు. గతంలో కూడా ఉత్తర అమెరికాను ‘మెక్సికన్ అమెరికా అని పేర్కొనేవారని వెల్లడించారు.ఉత్తర అమెరికాలో దాదాపు ఆరు లక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే 9వ అతిపెద్ద జలవనరు ఇది. తొలిసారి ఈ పేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రదేశం అత్యంత కీలకమైంది. ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికి పైగా శుద్ధి చేసిన గ్యాస్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్య సంపద ఇక్కడే దొరుకుతుంది.

## ఎక్కువమంది పిల్లల్ని కనండి

### అమెరికన్లకు పిలుపునిచ్చిన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికాలో పిల్లల సంఖ్య పెరగాలని దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. తాజాగా నిర్వహించిన యాంటీ అబార్షన్ ర్యాలీలో పాల్గొన్న వాన్స్ మాట్లాడుతూ అమెరికాలో పిల్లల సంఖ్య పెరగాలని, అందుకు అమెరికన్లు ఎక్కువమంది పిల్లల్ని కనాలని తాను కోరుకుంటున్నట్లు అభిప్రాయం వ్యక్తంచేశారు. జీవితానికి విలువనిచ్చే సంస్కృతిపై దృష్టిసారించి.. కుటుంబాలను ఆదుకోవడానికి, పిల్లలను పెంచడానికి అమెరికా ప్రభుత్వం మరింత సాయం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అబార్షన్‌లను ప్రోత్సహించడం ద్వారా కొన్నితరాలు భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.భావితరాలపై ఇప్పటివారికి ఉండాల్సిన బాధ్యతను గుర్తించడంలో ప్రస్తుత సమాజం విఫలమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. అమెరికాలో పుట్టబోయే బిడ్డలను రక్షించడానికి తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. తమ పిల్లలను ఆనందంగా ఈ ప్రపంచంలోకి ఆహ్వానించే యువతను దేశం కోరుకుంటుందని వాన్స్ తెలిపారు.

### నిర్మించే ముందు అన్నీ సరిచూసుకునే

## బాధ్యత లేదా?

కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. ఈపీసీ ఒప్పందం అయి ఉంటే సర్వే సహా అన్ని అంశాలను తామే చూసుకునేవాళ్లమని ఆఫ్కాన్స్ ప్రతినిధులు చెప్పారు.ప్రొటెక్షన్ వర్క్స్ విషయమై నీటిపారుదలశాఖతో సంప్రదింపులు జరిపినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం బ్యారేజీ తరహా ప్రొటెక్షన్ వర్క్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. సీసీ బ్లాకులు దెబ్బతిన్న తర్వాత కన్సల్టెన్సీతో అధ్యయనం చేయించామని.. ఆ సిఫార్సులపై నీటిపారుదల శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. అన్నారం ఆనకట్టకు ఎలాంటి పగుళ్లు రాలేదని, ఒకసారి సీపేజీ సమస్య వస్తే వెంటనే గ్రౌటింగ్ చేసి అరికట్టినట్లు ఆఫ్కాన్స్ ప్రతినిధులు కమిషన్ ముందు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవం వేళ 30 మందికి పద్మ అవార్డులు

### ప్రకటించిన కేంద్రం.. అందించనున్న రాష్ట్రపతి

(జానపద గాయకుడు) – కర్ణాటక,నిర్మలా దేవి (చేతి వృత్తులు) – బిహార్,జోయ్నచరణ్ బతారీ (థింసా కళాకారుడు)– అస్సాం, సురేశ్ సోనీ (సోషల్‌వర్క్– పేదల వైద్యుడు)– గుజరాత్,రాధా బహిన్ భట్ (సామాజిక కార్యకర్త)– ఉత్తరాఖండ్,పాండి రామ్ మాండవి (కళాకారుడు) – ఛత్తీస్‌గఢ్,లిబియా లోబో సర్దేశాయ్ (స్వాతంత్ర్య సమరయోధురాలు) – గోవా,గోకుల్ చంద్ర దాస్ (కళలు)– పశ్చిమ బెంగాల్,సాల్లీ హోల్కర్ (చేనేత)– మధ్యప్రదేశ్,మారుతీ భుజరంగ్‌రావు చిటమ్‌పల్లి (సాంస్కృతికం, విద్య)– మహారాష్ట్ర,బతూల్ బేగమ్ (జానపద కళాకారిణి) – రాజస్థాన్,వేలు ఆసన్ (డప్పు వాద్యకారుడు) – తమిళనాడు,భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర (తోలుబొమ్మలాట) – కర్ణాటక,పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్ (చేనేత)– గుజరాత్,విజయలక్ష్మి దేశ్‌మానే (వైద్యం)– కర్ణాటక,చైత్రం దేవ్‌చంద్ పవార్ (పర్యావరణ పరిరక్షణ)– మహారాష్ట్ర జగదీశ్ జోషిలా (సాహిత్యం)– మధ్యప్రదేశ్,నీర్జా భట్లా (గైనకాలజీ) – దిల్లీ,హ్యూ, కొల్లీన్ గాంట్జర్ (సాహిత్యం, విద్య –ట్రావెల్) ఉత్తరాఖండ్

# వామ్మో.. ఈ పదవి లేకున్నా మంచిదే..!

- పదవి ఉంటే వచ్చేదేం లేదు..
- ఏ కార్యం జరిగినా వెళ్లాలె..
- ఎటు వెళ్లినా పైసల ఖర్చే..
- లక్షలు పెట్టుడెందుకు.. ఈ పదవులెందుకు..
- తన మాటలతో కడుపుబ్బా నవ్వించిన కౌన్సిలర్..
- నేటితో ముగియనున్న కౌన్సిలర్ల పదవీకాలం..






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఐదేళ్లపాటు ఓ ప్రజాప్రతినిధిగా పనిచేసి.. అందరి సహాయ సహకారాలతో ప్రజలకు సేవలు అందించి.. అందరితో పరిచయాలు పెరిగి ముందుకెళ్తున్న క్రమంలో పదవీకాలం ముగిసి, ఆ పదవికి దూరమవుతున్నామంటే ఎవరికైనా కొంత బాధగా అనిపిస్తుంది.. ఇటు ప్రజలకు, అటు అధికారులతో పాటు తోటి ప్రజాప్రతినిధులకు దూరమవుతున్నామని కొంత మేరకు బాధగా ఉంటుంది.. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ జరిగే ఎన్నికల్లో ఎలాగైనా పోటీ చేసి గెలువాలని కొందరు ఉత్సాహం చూపుతుంటారు.. కాని ఓ మహిళా కౌన్సిలర్ మాత్రం అందుకు భిన్నంగా మాట్లాడింది.. తన అనుభవాలను వెల్లడిస్తూ మాట్లాడిన ఆమె మాటలతో విడిపోతున్నామనే బాధలో ఉన్న సభా ప్రాంగణంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు కడుపుబ్బా నవ్వేశారు..

నేటి ఆదివారం కౌన్సిలర్ల పదవి కాలం ముగియనుండడంతో శనివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వెంకటరాణి అధ్యక్షతన చివరి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పదవీకాలం ముగుస్తున్నందున ఈ ఐదేళ్ల పాలనలో కౌన్సిలర్ల అనుభవాలను ఒక్కొక్కరుగా వెల్లడించాలని కోరగా కొంతమంది కౌన్సిలర్లు తమ పదవీకాలం ముగుస్తున్నందున బాధగా ఉందని, తమ వార్డులో ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించామని, అధికారులు కూడా సహకరించారని, ఐదేళ్లపాటు కౌన్సిలర్ గా పనిచేసి రోజులు మరుపు రానివని నెమరు వేసుకుంటూ పదవీకాలం ముగియడం బాధగా ఉందని భావోద్వేగానికి గురవుతూ మాట్లాడారు. ఓ కౌన్సిలర్ మాత్రం తన అనుభవాలను వెల్లడిస్తూ సమావేశంలో అందరినీ కడుపుబ్బ నవ్వించారు. ఒక్కొక్కరుగా మాట్లాడుతున్న క్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ చల్లా రేణుక వంతు రావడంతో మాట్లాడారు. అయితే అందరూ కౌన్సిలర్లకు భిన్నంగా చల్లా రేణుక మాట్లాడడం జరిగింది. వామ్మో.. ఈ పదవి లేకున్నా మంచిదే బాధ పడొద్దు.. పదవి ఉన్నా ఒకటే.. లేకున్నా ఒకటే.. ఏ కార్యం జరిగినా వెళ్లాలె, ఎటు వెళ్లిన పైసలు ఖర్చే.. ఈ పదవితో వచ్చేదేం లేదు.. లక్షలు పెట్టుడెందుకు.. ఈ పదవులెందుకు.. అంటూ మాట్లాడారు.. భూములు కుదువబెట్టాలె, లక్షలు ఖర్చు పెట్టాలె, ఎవరు ఏం చేసినా మనమే ఖర్చు పెట్టాలె, దీంతే వచ్చే లాభమేం లేదు. ఈ పదవులు వద్దు ఇంటివద్ద ఏదైనా పని చేసుకుని పదిరూపాయలు సంపాదించాలె అని చెప్పడంతో సమావేశ ప్రాంగణంలో ఉన్న వారందరూ ఆమె మాట్లాడేంతా సేపు నవ్వసాగారు. ఈలలు వేస్తూ బాగా మాట్లాడావు అంటూ తోటి కౌన్సిలర్లు కితాబిచ్చారు.

**భూపాలపల్లి అభివృద్ధికి బాధ్యతగా పని చేశాం..**

భూపాలపల్లి పట్టణ అభివృద్ధిని బాధ్యతగా తీసుకుని పనిచేశామని మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి లు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన చివరి కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి అధికారులు అందించిన సహకారం మరువలేనిది అని అన్నారు. అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో అన్ని వార్డుల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలోను అన్ని వార్డులో అప్రమత్తంగా వ్యవహరించి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. అప్పటి పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు చేసిన సేవలు మరువలేమన్నారు. అంచలంచెలుగా జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులను చేసుకోవడం జరిగిందని పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అందరూ సహకరించడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో పట్టణ అభివృద్ధికి అందరం సహాయ సహకారాలు అందిస్తామని వారు చెప్పారు. అనంతరం వివిధ వార్డుల కౌన్సిలర్లు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో తమ అనుభవాలను నెమరు వేసుకుంటూ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

**నేటితో కౌన్సిలర్ల పదవీకాలం పూర్తి..**

భూపాలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిలర్ల పదవీకాలం నేడు ఆదివారం ముగియనుంది. జనవరి 26 నాటికి కౌన్సిలర్ల ఐదేళ్ల పదవీకాలం పూర్తి కానుంది. దీంతో మునిసిపల్ కార్యాలయంలో అధికారుల పాలన కొనసాగనుంది. ఇప్పటికే గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవికాలం ముగిసి స్పెషల్ ఆఫీసర్ల పాలన సాగుతుండగా, భూపాలపల్లి మున్సిపాలిటీ లోను అధికారుల పాలన కొనసాగనుంది.

# వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

- 18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు
- దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి
- కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్



**హైదరాబాద్, జనవరి 25 (జనంసాక్షి):** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవినీతికి తావులేదు

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బద్దినేని అనంతలక్ష్మి



**హైదరాబాద్, జనవరి 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవినీతికి తావులేదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బద్దినేని అనంతలక్ష్మి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో పేదలు, లబ్ధిదారులకు ఎవరికి ఇల్లు మంజూరు చేయనందున, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆశావాహుల సంఖ్య అధికంగా ఉంది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయబడతాయి.ప్రస్తుతం సొంత స్థలాలు ఉన్న లబ్ధిదారులకు ఐదు లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. లబ్ధిదారులు వారికి నచ్చిన విధంగా వారి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉంది. పార్టీని అప్రతిష్టపాలు చేయదలచిన కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది, అలాంటి వారి మాటలు నమ్మి మీరు మోసపోకండి. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని మిమ్ములను డబ్బులు అడిగి మోసం చేయదలచిన వ్యక్తులపై మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) గారికి మీరు పిర్యాదు చేయవచ్చు. ప్రజలను మోసం చేసే వ్యక్తులపై చర్యలు తీసుకోబడతాయి. లబ్ధిదారుల ఎంపిక అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా జరుగుతుంది. అర్హులందరికీ తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేయబడతాయి. అయితే అందరికీ ఒకేసారి ఇవ్వలేము కాబట్టి విడతల వారీగా మంజూరు చేయబడతాయి గమనించగలరు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందచేయటం ప్రజాప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని బద్దినేని అనంతలక్ష్మి తెలిపారు.

# మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు

- స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్, జనవరి 25 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. భూతిక దాడులు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నన్నపనేని నరేందర్ అన్నారు. కొండా సురేఖకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు. వరంగల్‌లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పట్టణంలో కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.

# నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

- 21 లక్షల రూపాయల నకిలీ నోట్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా



**వరంగల్ బ్యూరో, జనవరి 25 (జనం సాక్షి) :** ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడుతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామానికి మణికాల కృష్ణ(57), హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి ఎర్రగొల్ల శ్రీనివాస్ (36), కర్నూలు జిల్లా వేల్పనూర్ కుర్వపేట గ్రామానికి చెందిన బిజిని వేముల వెంకటయ్య(57), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నక్రిపేటకు చెందిన దరావ్సోత్ శ్రీను(45), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నక్రిపేటకు చెందిన తేజావత్ శివ(34), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం మూకమామిడి గ్రామానికి చెందిన గుగ్లోత్ వీరన్న(26), హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన ఉడుతా మల్లేష్(26), కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్య గ్రామానికి చెందిన ఎర్రగొల్ల అజయ్ (25)లుగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే అదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవు తున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి డ్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండో నిందితుడైన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్‌ను అమలు చేసాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నోట్లకట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మద్య అంగీకారం కుదిరింది. తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే తాను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడైన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించాడు. నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్‌ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదయ్యాయి. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హోంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## నేడు మందు, మాంసం దుకాణాలు బంద్

**వరంగల్, జనవరి 25 (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.

## నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

**హైదరాబాద్, జనవరి 25 (జనంసాక్షి) :** ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పపూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం పీపుల్స్ ప్లాజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని అన్నారు. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జిల్లాలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన ఆట, పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు ఆవరణలో కండోమ్స్

- ఆవరణ శుభ్రం చేస్తుండగా బయటపడ్డ వైనం

**జగిత్యాల, జనవరి 25 (జనంసాక్షి):** బడిని గుడిలా భావిస్తారు. గుడిని ఎంత పవిత్రంగా ఉంచుకుంటామో.. బడిని కూడా అంతే పవిత్రంగా ఉంచుకోవాలి. కానీ ఈ పాఠశాల మాత్రం అపవిత్రంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పాఠశాల ఆవరణలో పలు చోట్ల కండోమ్ ప్యాకెట్లు ప్రత్యక్షమయ్యాయి. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాలను శుభ్రం చేయించేందుకు ఉపాధ్యాయులు సిద్ధమయ్యారు. అది కూడా అటెండర్లతో కాకుండా.. విద్యార్థినుల చేత శుభ్రం చేయించారు. స్కూల్ ఆవరణలో ఉన్న చెత్తను అమ్మాయిలు ఊడ్చుతుండగా.. వారి కంట కండోమ్ ప్యాకెట్లు కనిపించాయి. ఆందోళనకు గురైన విద్యార్థినులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ టీచర్లు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారు. ఈ విషయం మీడియా ప్రతినిధులకు, విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలిసింది. దీంతో పాఠశాల హెడ్‌మాస్టర్ సీఎస్ఐ చర్చ్ సెక్రటరీనీ ప్రశ్నించగా.. సమాజంలో ఇదంతా సహజమేనని, దానికి మేం ఏం చేయాలని నిర్లక్ష్యంగా మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు తాము కాపలా ఉండాలా అంటూ ఉపాధ్యాయుల నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. దీనిపై డీఈవో రాములును వివరణ కోరగా వెంటనే ఎంఈఓను పంపించి వివరాలు సేకరించి వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరిగిన అవినీతి

- గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, జనవరి25 (జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం లంచాల అడ్డాగా మారిందని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసు అధికారులు లంచాలు తీసుకోవడంపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు రాజాసింగ్ ఒక వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లంచాలకు అడ్డాగా మారిపోయింది. ఒకప్పుడు కానిస్టేబుల్, ఎస్ఐ, ఏసీపీ లంచాలు తీసుకోవాలంటే భయం ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లంచాల దందా పెరిగింది. కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు సంబంధించిన ఓ ఆడియో క్లిప్ వైరల్ అవుతోంది. ఆ ఇన్‌స్పెక్టర్ ఓ కేసులో 3 లక్షలు లంచం తీసుకున్నట్లు ఆ ఆడియోలో ఉంది. ఇన్‌స్పెక్టర్ బాత్రూంలో డబ్బులు పెట్టినట్లు బాధితుడు చెబుతున్నాడు. సీసీటీవీ ఫుటేజీ చెక్ చేయాలని బాధితుడు ఉన్నతాధికారులను వేడుకుంటున్నట్లు ఆడియోలో ఉందని రాజాసింగ్ తెలిపారు. ఇక తన నియోజకవర్గం గోషామహల్ పరిధిలోని షాహినాత్ గంజ్ పోలీసు స్టేషన్‌లో సీఐ ఏ బాబు చౌహాన్.. ఒక కేసు నుంచి పేరు తీసేయాలంటే లక్షా యాభై వేలు అడిగిండు. డీల్ రూ. 50 వేలకు ÷నైల్ అయింది. బాధిత వ్యక్తి నుంచి రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఏడాదిలో చాలా వరకు పోలీసులు లంచాలు తీసుకుంటూ అరెస్టు అవుతున్నారు. లంచం మాఫియాపై సీవీ ఆనంద్ దృష్టి పెట్టాలి. పోలీసు అధికారులు వారి ఛాంబర్‌లో కూడా సీసీ కెమెరాలు పెట్టాలని డీజీపీ, సీపీని కోరుతున్నాను. అక్రమంగా కేసు పెట్టిన తర్వాత, ఆ కేసులో పేరు తీసేసేందుకు డబ్బులు అడగడం దారుణం. క్రైమ్‌లో లేని నేను రూ. 50 వేలు ఎందుకివ్వాలని ఏసీబీకి ఫిర్యాదు చేసిండు. మరి క్రైమ్ చేసిన వారి నుంచి ఎంత డబ్బులు వసూలు చేస్తున్నారు..? పోలీసు అధికారులు ఉండే ప్రతి చోట సీసీ కెమెరాలు పెట్టాలి. ఇలాంటి ఆఫీసర్లు లంచాలు తీసుకున్నప్పుడు సస్పెన్షన్ చేయకుండా, జాబ్ నుంచి పూర్తిగా తొలగించాలని, ఇందుకు స్పెషల్‌గా ఒక జీవో తీసుకురావాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను అని రాజాసింగ్ కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
26 జనవరి 2025

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ న్యాయం

• మంత్రి పొన్నం ప్రభాకర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందని,ఫోర్త్ సిటీలో ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్, బీసీ వెల్ఫేర్ కు సంబంధించిన అన్ని వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం, మీర్పేట్, జల్ పల్లి మున్సిపాలిటీలలో, మహేశ్వరం మండలం, కందుకూరు మండలంలో భూగర్భ వరద నీటి పైపు లైను, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు, స్మశాన వాటికకు వెయిటింగ్ హాల్ నిర్మణాల కోసం మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ఏర్పాటు చేసిన సభలో రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంకి సంబంధించి రోడ్లు, కావాల్సిన బడ్జెట్ ను ప్రభుత్వం నుండి సహకారం అందించే విధంగా మా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రోడ్లను, నగరాలను అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం సహాకారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. రాష్ట్రంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిచే విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జిల్లాలో మహేశ్వరం నియోజకవర్గంను సమస్య లేని మహానగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమస్యలు లేని నియోజకవర్గంగా మహేశ్వరం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక



సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు త్వరలో ఇస్తామని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ షాపుల ద్వారా త్వరలోనే సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేద అమ్మలు లేని నియోజకవర్గంగా మహేశ్వరాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీమాసింగ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి జక్కిడి శివ చరణ్ రెడ్డి,మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి,బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి, కమిషనర్ సరస్వతి,ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి,పీసీసీ అధికార ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి,మహేశ్వరం ఎమ్మార్వోలు,మున్సిపల్ కమిషనర్లు, కౌన్సిలర్లు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవికి విరామం..సేవకు కాదు..

• ఎమ్మెల్యే వీరేశం
• మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
• ఘనంగా మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు

**చిట్యాల, జనవరి 25 (జనంసాక్షి) :** పదవికే విరామం కానీ సేవకు నిర్విరామం అని నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకంలో భాగంగా 12 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మంచినీటి సరఫరా ట్యాంక్ నిర్మాణ పనులకు, 20 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం చిట్యాల మున్సిపాలిటీ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడల్లా ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలపై పోరాడితే విజయము తనంతట తానే వస్తుంది ప్రజలే చరిత్ర నిర్మాతలు అయితారని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ పాలకవర్గం సభ్యులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమిషనర్



వీరేందర్, చిట్యాల ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, జమండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి,జడల పూలమా చిన్న మల్లయ్య యాదవ్, పందిరి గీతా రమేష్, జిట్ట పద్మ బొందయ్య,బెల్లి సత్తయ్య,సిలువేరు మౌనిక శేఖర్,రెముడల లింగస్వామి, కో ఆప్షన్స్ సభ్యులు పాటి మాధవరెడ్డి,రుద్రవరం పద్మ యాదయ్య,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటన్ వెంకన్న, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు,ఎద్దులపురి కృష్ణ,వనమా వెంకటేశ్వర్లు,ఏర్పుల పరమేష్,బొబ్బలి రామిరెడ్డి,చేర్కుపల్లి శ్రీశైలం,కుక్కల మోహన్,అంతటి నరసింహ గౌడ్,లారీ అసోసియేషన్ అధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి,జిట్టా చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, జనవరి 25 (జనంసాక్షి) :** దేవరకొండ నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఈ రోజు మన స్వేచ్ఛను కాపాడుకోవడానికి,మన దేశాన్ని సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్మించడానికి మహానుభావులు చేసిన త్యాగాలను స్మరించుకుందామని అన్నారు. మన దేశాన్ని రక్షించడం అంటే కేవలం సరిహద్దులను కాపాడుకోవడం మాత్రమే కాదని,మన రాజ్యాంగంలో పొందుపరచబడిన న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం యొక్క విలువలను ప్రజలందరూ తెలుసుకునేలా పాటుపడడం మన బాధ్యతని గుర్తుచేసుకుందామని తెలిపారు. ప్రజలందరి మధ్య సోదర భావాన్ని పెంపొందించడంలో మన బాధ్యత క్రియాశీలమైనదని,మన తరువాతి తరానికి విద్యతో కూడిన సాధికారత కల్పించడం కోసం మనమంతా పాటుపడాలని కోరారు. మన దేశ పురోగతికి కట్టుబడి ఉందామని, దేశ సమగ్రతను కాపాడుకోవడం కోసం మనమంతా కలిసికట్టుగా పురోగమిస్తూ బలమైన, సంపన్నమైన భారతదేశం కల సాకారం అయ్యేలా కృషి చేద్దామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# కొల్చారం మండలం రంగంపేటకు చేరిన అమరవీరుల జ్యోతి యాత్ర



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 25 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారానికై సాయుధ రైతాంగ పోరాటాలు చేసిన అమరుల సాక్షిగా నేడు సిపిఎం పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సీపీఎం 4వ మహాసభల సందర్భంగా మెదక్ జిల్లాలోని కామ్రేడ్ కేవల్ కిషన్ పొలంపల్లి సమాధి వద్ద ప్రారంభమైన జ్యోతి యాత్ర కొల్చారం మండలం రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి మీదుగా రంగంపేటకు చేరుకుంది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి లో నిర్వహించే భారీ బహిరంగ సభకు బైక్ ర్యాలీగా అమరవీరుల జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర మెదక్ జిల్లాలోని కామ్రేడ్ కేవల్ కిషన్ పొలంపల్లి సమాధి వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీగా చిన్న శంకరంపేట, కొల్చారం మండలాల మీదుగా వెళ్తూ జోగిపేట నుంచి సంగారెడ్డికి చేరుతుందని తెలిపారు. సిపిఎం తెలంగాణ నాల్గవ మహాసభల సందర్భంగా రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. సాయిధరైతంగా పోరాటంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని అమరుల సాక్షిగా అమరవీరుల జ్యోతిని ప్రారంభించడం జరిగిందన్నారు. దేశ, రాష్ట్ర సమస్యల మీద సీపీఎం పోరాటంచేయడంతో నేడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలిపారు. అలాగే కామ్రేడ్ కేవల్ కిషన్ పోరాటాస్ఫూర్తిని మెదక్ జిల్లాలో కొనసాగిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వేయడం పౌరులు బాధ్యతగా భావించాలి

• ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం
• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి):** ఓటు హక్కు అనేది పౌరులకి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో ఘనంగా జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని అన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో ఓటు వేయటం బాధ్యతగా భావించి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో 21 సంవత్సరాలున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని, అన్నారు. అంతకు ముందు ప్రతి ఒక్కరిచే కలెక్టర్




ఎన్నికల ప్రతిజ్ఞ చదివించారు. కొత్త ఓటర్ కార్డులు యువతకి అందజేశారు. అలాగే సీనియర్ సిటిజన్స్ ని, భవిత కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు శ్రీనివాసులు,సూర్యనారాయణ, వేణుమాధవ్,ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, డిటి వేణు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు,ఎలక్షన్ ఆపరేటర్లు, బిఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్,భవిత కాలేజీ విద్యార్థులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడిని విమర్శిస్తే ఊరుకోం

**చౌడాపూర్, జనవరి 25 (జనంసాక్షి) :** మా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సుధాకర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు. శనివారం చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటిసి రాందాస్ నాయక్, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మఠం రాజశేఖర్ చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారు. చౌడాపూర్ నూతన మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో సుధాకర్ రెడ్డి పాత్ర అభినందనీయమన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలో ఉన్న ప్రతిపక్ష నాయకులను,పార్టీ నాయకులను సమన్వయం చేస్తూ తాను చేసిన అభివృద్ధి వర్ణనాతీతమన్నారు. మా పార్టీ



అధ్యక్షుడు ప్రభుత్వము ఉండగా అలాంటి ఏమైనా తప్పులు చేసి ఉంటే ఒకటి చూపించండి మీలా అభివృద్ధిని మరిచి ప్రతిపక్ష నాయకులను విమర్శించడం తగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల నర్సింలు, ఎల్పటి శివకుమార్,జుబేర్,ఎరుకలి కృష్ణయ్య, చేవ్వ రమేష్, విక్కి తిరుపతయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు

• భవ్యశ్రీని అభినందించిన జిల్లా కలెక్టర్

**భద్రాచలం, జనవరి 25 (జనంసాక్షి) :** విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని, యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 15 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్వ, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులుకు జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ శనివారం బహుమతులు అందజేశారు. అందులో భాగంగా భద్రాచలం కొర్రాజుల గుట్ట నన్నపనేని పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని కంచర్లపల్లి భవ్యశ్రీకి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డ్ అందించారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని వ్యాసరచనలో జిల్లా స్థాయిలో గుర్తింపును దక్కించుకుంది. పౌరులు అందరూ



నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటు వెయ్యలని మతం, జాతి, కులం, వర్గం, బాషా బేధాలు లేకుండా ఎటువంటి వత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు వలన ఉపయోగాలు తెలుపుతూ ప్రథమ బహుమతికి ఎన్నికైంది. నన్నపనేని పాఠశాల ఉపాధ్యాయులు బి. కృష్ణ, స్వర్ణాంజలితో పాటు సహచర ఉపాధ్యాయులు సహకరించారని విద్యార్థి భవ్యశ్రీ తెలిపింది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకోవడం చాలా ఆనందంగా ఆమె తెలిపారు.

# డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలిక మృతి



**వీపనగండ్ల, జనవరి 25 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో బొలెరో వాహనం డ్రైవర్ అతివేగం వలన రెండు సంవత్సరాల బాలిక ప్రాణాలు కోల్పోయింది. స్థానికుల వివరాల ప్రకారం టీఎస్ 07 యుడి 0701 రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన బొలెరో వాహనం డ్రైవర్ అతివేగం వలన లోహిత ప్రియాన్సీ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. రోడ్డు ప్రక్కనే నివాసం కలిగిన గంగాధర్ దంపతుల కుమార్తె లోహిత ప్రియాన్సీ ఇల్లు గేటు తీసుకొని బయటికి వస్తుండగా డ్రైవర్ అతివేగంతో బాలిక మృతి చెందిందని తెలిపారు. ఇంటి గేటు తీసుకుని వస్తుండగా రహదారి పైన వేగంగా వస్తున్న బొలేరో వాహనాన్ని చూసి బాలికను తాతయ్య పిలుస్తూ ఉండగానే వాహనం బాలికను అతివేగంగా తాకడంతో తీవ్ర గాయాల పాలు అవడంతో చికిత్స కోసం తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించినట్లు బంధువులు స్థానికులు తెలిపారు.

## విషపు నీరు తాగి 30 మేకలు మృతి

**అచ్చంపేట, జనవరి 25 (జనంసాక్షి) :** నియోజకవర్గం పరిధిలోని పసర గ్రామంలో విషపు నీరు తాగి 30 మేకలు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వంకడావత్ రవి మేకలను మేత కోసం అడవిలోకి తీసుకుని వెళ్తుండగా అడవి సమీపంలోని వ్యవసాయ పొలంలో మిర్చీ పంటకు పిచికారి చేయడానికి నిల్వ ఉంచిన పురుగుల మందు కలిపిన విషపు నీరు తాగి మేకలు అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. అప్రమత్తమై మిగతా వాటిని తాగకుండా అడ్డుకున్నానని వాపోయారు. మేకలు జీవనాధారంగా జీవిస్తున్న తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితుడు కన్నీరు మున్నీరయ్యారు. చనిపోయిన మేకల విలువ సుమారు 5 లక్షల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## మా పొలాలకు దారేది..?



**మల్దకల్, జనవరి 25 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామ శివారులో భారత్ మాల 6 వే హైవే రోడ్డు వలన రైతులు తమ పొలాల బాట ఎలా వెళ్ళాలో అర్థం కాక తీవ్ర సతమతం అవుతున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. అంతే కాక గతంలో ఉన్న బాటను తీసేసి బాట లేకుండా చేశారు. మా పొలాలుకి ఎలా వెళ్లాలో అని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉన్న బాటనీ కూడా అదేవిధంగా బాట ఉండేలాగా చేయాలని రైతులు తమ గోడును విన్నవించుకున్నారు. కాబట్టీ వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బాట ఉండేలాగా డ్రాప్ లు కట్టి అన్ని వాహనాలు,ఎడ్ల బండ్లు తిరేగే విధంగా బాటను చేయాలని కోరుతున్నారు. బాట వేయకుండా కేవలంవర్షపు నీరు పోయేలాగ మాత్రమే ఒక కాలువగా మాత్రమే నిర్మాణం జరుగుతుంది. కావున వెంటనే భారత్ మాల హైవే కాంట్రాక్టర్ లు బ్రిడ్జి నిర్మాణం చేసి బాట చేయాలీని రైతుల తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# వేసవిలో నల్గొండ పట్టణానికి నిరంతరం విద్యుత్ సరఫరా

• మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి) :** రానున్న వేసవిలో నల్గొండ పట్టణానికి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఫీడర్ ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ పట్టణానికి విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డిమాండ్ కు తగ్గ సరఫరాను ఇస్తున్నామని తెలిపారు. శనివారం అయన నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. వేసవికాలంలో పట్టణంలో విద్యుత్ కు ఎంతో డిమాండ్ ఉంటుందని,ఇక్కడ ప్రజలు ఏసీలు,ఫ్యాన్లు వంటివి లేకుండా ఉండలేని పరిస్థితిని అందువల్ల వీలైనంత ఎక్కువ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం100 రోజుల్లో బిటి మార్కెట్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పూర్తి చేయడం పట్ల ఆయన విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ఈ సబ్ స్టేషన్ తో పాటు,మునుగోడు రోడ్డు,దేవరకొండ రోడ్డు,పానగల్ సావర్కర్ శివాజీ నగర్ లో విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు చేస్తే ఇక నల్గొండ పట్టణానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ ను అందించవచ్చని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ను నీళ్లతో నింపి కాలువల ద్వారా నీరు అందిస్తున్నందున ఆ ప్రాంతంలో విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని,దీనిని దృష్టిలో



ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవికాలంలో పట్టణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఫీడర్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి,ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఏఈలు,డి ఈ లు కౌన్సిలర్లు,యామా దయాకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గణితశాస్త్ర జాతీయస్థాయి వర్క్‌షాప్ విజయవంతం

• గణితశాస్త్ర పరిశోధకులు డాక్టర్ కె.రమేష్ బాబు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి వర్క్ షాప్ విజయవంతం అయింది. వర్క్ షాప్ చైర్మన్, కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు ఆధ్వర్యంలో గణిత శాస్త్రం పాత్ర మరియు ఆవిష్కరణలు పై జాతీయస్థాయి వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరైన గణితశాస్త్ర పరిశోధకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కె.రమేష్ బాబు గణిత నమూనా తయారీ మరియు దాని అనువర్తనాలలో ఆవిష్కరణలను వివరించారు. ఇంజనీరింగ్, జీవశాస్త్రం, ఆర్థిక శాస్త్రం మరియు పర్యావరణ శాస్త్రం వంటి విభిన్న రంగాలలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో గణిత నమూనా తయారీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గణిత నమూనా తయారీ యొక్క ప్రాథమికాలను అర్థం చేసుకోవడానికి. గణిత నమూనా తయారీలో వినూత్న విధానాలను అన్వేషించడానికి. వివిధ విభాగాలలో గణిత నమూనా తయారీ యొక్క అనువర్తనాలను వివరించారు. వర్క్ షాప్ చైర్మన్, కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ గణితం మానవులతో పరిశోధన మరియు విశ్లేషణ యొక్క విత్తనాన్ని నాటుతుందని, గణిత పరిశోధన సమాజానికి అధ్యయనాలు మరియు పురోగతిలో కూడా సహాయపడుతుందని




అన్నారు. మనల్ని ప్రగతిశీల దేశంగా మార్చే వివిధ పరిశోధన విజయాలకు గణితం ప్రధానమైందని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు గణితశాస్త్ర అనువర్తనాల పై ప్రదర్శించారు. ఈ వర్క్ షాప్ లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, మనోజ్ కుమార్, వెంకటేష్, రవికుమార్, రమేష్, యాదగిరి, మహేశ్వర్ జి, ప్రకాష్ బాబు, ప్రవళిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

**మంథని, (జనంసాక్షి)**



పదేళ్లలో కమాన్ పూర్ మండలంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు, దళిత బంధు ఇవ్వనోల్లు, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు.. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్ లు అన్నారు. శనివారం కమాన్ పూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమక్షంలోనే పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, అర్హులను ఎంపిక చేయడం కోసం గ్రామ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. మీలా దొంగ చాటున జాబితాను తయారు చేయడం లేదన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్ణయాలతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యి రాబోయే రోజుల్లో తమ పార్టీలకు పుట్టగతులు ఉండవని గమనించి ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, 500 కి గ్యాస్ సిలిండర్, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు క్వింటాల్ కు 500 బోనస్ అందించిన చరిత్ర తమ ప్రభుత్వాన్నిదన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సాట్ల గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతి పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ.



**ఆర్మూర్, జనవరి 25 ( జనం సాక్షి):**

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్,ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, తాసిల్దార్ గజానన్, ఎంఈఓ రాజగంగారం జెండా ఊపి శనివారం ప్రారంభించారు.దేశ పౌరులుగా బాధ్యత వహిస్తూ,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని వారన్నారు. ఓటు ఆవశ్య కతను తెలియజేస్తూ

ప్రతిజ్ఞ చేశారు.యువత, అర్హత గల ప్రతి ఒక్కరి ఓటుతోనే సరైన నాయకత్వం అమలవుతుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటర్ నమోదును ఆన్లైన్ ఆఫ్లైన్ పద్ధతిలో నమోదు చేసుకోవాలని కోరారు. పట్టణాలలో కంటే గ్రామాలలోనే ఓటరు శాతం ఎక్కువ నమోదు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి. విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25 (జనం సాక్షి)**




ఓటు హక్కు విలువను కాపాడాలని అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం 2025 ను భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఓటుహక్కు విలువను కాపాడాలని అన్నారు. నిజాయితీ పరులకు ఓటు వేయడం ద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల్లో పోలింగ్ శాతం తక్కువ గాను, పల్లెల్లో పోలింగ్ శాతం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. చదువుకున్న అర్హత కలిగిన వారు ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అందరికీ సమానమేనని వివరించారు. దేశంలో 2024 లో జరిగిన ఎన్నికల్లో 99 కోట్ల మంది ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోగా 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 1950 సంవత్సరంలో భారత ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యిందని, 2020 నుండి జాతీయ ఓటరు దినోత్సవాలను జరుపుకుంటున్నామని, తెలిపారు.అనంతరం సమావేశానికి హాజరైన వారందరిచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమానికి ముందు భారత ఎన్నికల కమీషనర్ సందేశాన్ని వినిపించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి సర్టిఫికెట్, మెమెంటో లు అందజేశారు. వయో వృద్ధురాలు, యంగ్ ఓటర్లను, థర్డ్ జెండర్ లను శాలువాలతో సత్కరించారు.విద్యార్థులచే మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని నిజాం సాగర్ చౌరస్తా లో మానవ హారం ఏర్పడి, విద్యార్థి విద్యార్థినులచే ప్రతిజ్ఞ అదనపు కలెక్టర్ వి.విక్టర్ చేయించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, టీఎన్జిఒ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, టీజీఒ అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు,పాఠశాలల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మణిరామ్ సింగ్.

**బెల్లంపల్లి, జనవరి 25, (జనంసాక్షి)**



అంబేద్కర్ సృజల స్రవంతి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన ప్రాణహిత ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు 1950 దశకం నెహ్రూ, అనేకమంది ముఖ్యమంత్రుల కాలం నుండి ప్రస్తావ-నలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, సిపిఐ (ఎం-ఎల్) జిల్లా కార్యదర్శి ఏ లాల్ కుమార్, సిపిఐ (ఎం- ఎల్) న్యూడెమోక్రసీ, కొమురం భీం జిల్లా కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, ఐఎఫ్టీయూ తాళ్లపల్లి శ్రీనివాస్, రెడ్ స్టార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగర్ల శంకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు జైపాల్ సింగ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రాజమౌళి, గైన తిరుపతి, కొత్తూరు నారాయణ టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు, దూడ లక్ష్మి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సిపిఐ (ఎం-ఎల్ )రెడ్ స్టార్, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లు శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకే స్కెచ్చింగ్ టూర్

**గణపురం, జనవరి 25 ( జనం సాక్షి):**



చిత్రాల సేకరణ అనంతరం హైదరాబాద్ లో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు

స్కెచ్చింగ్ లో పాల్గొన్న రెండు రాష్ట్రాలకు చెందిన 60 మంది చిత్రకారులు

టార్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య

కోటగుళ్లలో ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం

కాకతీయుల నిర్మించిన అద్భుత శిల్ప సంపద ఉన్న కోటగుళ్ల చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేందుకే జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్కెచ్చింగ్ టూర్ ఏర్పాటు చేసినట్లు టార్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కాకతీయుల అపురూప శిల్పకళ వైభవశాల గణపేశ్వరాలయ సముదాయం(కోటగుళ్ల)లో సేవా టూరిజం, టార్చ్ సంస్థలు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించింది.మొదట ఆలయాల ప్రాంగణంలో సంస్థల సభ్యులు, పర్యాటకులు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన పర్యాటకులకు జాతీయ పర్యాటక దినోత్సవం ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో నిష్ణాతులైన చిత్రకారులను ఆహ్వానించడం జరిగిందని వారి పెన్సిల్ తో వేసే చిత్రాలను సేకరించి త్వరలో హైదరాబాదులో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన రెండు తెలుగు రాష్ట్రాల నిపుణులైన 60 మంది చిత్రకారులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ క్రమంలో గణపేశ్వరాలయం సముదాయం శిల్పాల చిత్రాలను చిత్రకారులు పెన్సిల్లతో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గీసిన ఈ ఆలయాల చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కల్పించి వాటికి గొప్ప ఖ్యాతిని తేనున్నట్లు తెలిపారు. కాగా కాకతీయుల కోటగుళ్ల శిల్ప సంపద రామప్ప వలె అద్భుతంగా ఉందని ఈ ఆలయ సముదాయాన్ని సందర్శించిన వారికి మరువలేని మధురానుభూతి ఉంటుందన్నారు. తాము ఆలయాల శిల్పాలను చూసి పులకించిపోయామని తెలిపారు. కార్యక్రమాన్ని సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్,, పురావస్తు శాఖ ఏడి మల్లు నాయక్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థలకు చెందిన కట్ట శ్రీనివాస్, శేష బ్రహ్మం, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా

**పాలకుర్తి, జనవరి 25(జనంసాక్షి)**

వ్యవసాయానికి రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ లో వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ ( వీసీబి)ను ఏర్పాటు చేసినట్లు స్టేషన్ఘన్పూర్ ట్రాన్స్కో డీఈ రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని గూడూరు లోని విద్యుత్ సబ్ స్టేషన్లో డీఈ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై విసిబిని ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు గృహ సముదాయానికి కూడా విద్యుత్ సరఫరాలో అం తరాయం కలుగకుండా విద్యుత్ సబ్జెస్టేషన్లో విసిబిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏఈ సత్తయ్య. సబ్ ఇంజనీర్ రామకృష్ణ, ఫోర్ మెన్ ఆచారి, లైన్మెన్లు బాలాజీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం



**పాలకుర్తి, జనవరి 25(జనంసాక్షి)**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, జిల్లా విద్యాధికారి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యారులకు సంజనా కన్స్ట్రక్షన్ అదినేత కోకెర్ల రవీందర్రావు. ఉపాధ్యా యుడు తీగల శ్రీనివాసరావు లు అందచేసిన క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి డీఈవో రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువు పట్లనే కాకుండా క్రీడల పట్ల కూడా రవీందర్రావు, శ్రీనివాసరావు లాంటి వారు ప్రోత్సహించడం మంచి పరిణామమన్నారు. రూ. 72 వేల ఖర్చుతో 163 మంది విద్యాకులకు క్రీడా దుస్తులను అందజేశారని తెలిపారు. సేవ చేయడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు, విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా దాతలను డీఈవో రమేష్ అభినందిచారు. కార్యక్రమంలో ఎంఈవో నరసయ్య, హెచ్ఎం శైలజ, రవికుమార్, ఏపీవో శ్రీదర్, యాకలక్ష్మీ, మాజీ సర్పంచు మాచెర్ల పుల్లయ్య, ఉపాధ్యా యులు నిర్మల. చం ద్రమోహన్, పాతీమా, రమేష్ బాబు, దయాకర్ రెడ్డి, మధుకర్, రవీందర్, యాకయ్య, పద్మ, శ్రీనివాస్, నజీమా, రోజారాణి, చిట్యాల యాదగిరి, సులోచన ఉన్నారు.

# క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సింగరేణికి పూర్తి సహకారం

ఐఐటీ హైదరాబాద్ మేథో విజ్ఞానాన్ని, సాంకేతికతను అందించేందుకు సంసిద్ధం

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బిఎస్.మూర్తి

**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి )**




బొగ్గు మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యుల సమక్షంలో ఇటీవల ఐఐటీ హైదరాబాద్ తో కీలక ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి నేతృత్వంలో ప్రొఫెసర్ల బృందం సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ నేతృత్వంలో డైరెక్టర్లు, సీనియర్ మైనింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైంది.
క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీ పూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్లో బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా క్రిటికల్ మినరల్స్ మైనింగ్, ప్రాసెసింగ్లోనూ సింగరేణిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు మేథో విజ్ఞానాన్ని, సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది.
రిన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, మరియు ఎలక్ట్రానిక్స్ తయారీలో క్రిటికల్ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని బిఎస్.మూర్తి తెలిపారు. హరిత ఇంధనాన్ని ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ది కీలక పాత్ర అన్నారు.
ఐఐటీ హైదరాబాద్లో నిపుణులు ఈ రంగంలో ఇప్పటికే పరిశోధనలు చేస్తున్నారని, ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీలైన మోనాష్, సిడ్నీలోని న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీలతో ప్రత్యేక ఒప్పందం ఉందని చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల సహకారంతో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు ఐఐటీ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందించడం, వారి నైపుణ్యాలను మెరుగుపరచడం, మైనింగ్ రంగంలో డ్రోన్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్ ) వంటి ఆధునిక టెక్నాలజీలనుఅనుసంధానం చేయడానికి తోడ్పాటును అందిస్తామన్నారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని, అంకుర పరిశ్రమల యూనిట్ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు.
ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి ఐఐటీ హైదరాబాద్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. త్వరలోనే క్రిటికల్ మినరల్స్ పై సింగరేణి అధికారులకు అవగాహన కల్పించేందుకు ఐఐటీ హైదరాబాద్ నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్షాప్ను నిర్వహిస్తామన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్ లోనూ అరుదైన ఖనిజాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందని, వీటిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపైనా పరిశీలించాలని ఐఐటీ హైదరాబాద్ బృందాన్ని కోరారు.
ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు , జి.వెంకటేశ్వరరెడ్డి, సింగరేణి భవన్ నుంచి జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిపుణులు సందీప్ హామిల్టన్, ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ నరసింహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ అశోక్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు గ్యాస్ బిల్లుల కటకట

- కట్టెలపోయే దిక్కాయే..?
- నాలుగు సంవత్సరాల నుండి గ్యాస్, కూరగాయల బిల్లులు లేవు
- అంగన్‌వాడీ టీచర్లకు ఆర్థిక ఇబ్బందులు
- అంగన్‌వాడీల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్న ప్రభుత్వం
- మర్రిగూడ మండలంలో 47 అంగన్‌వాడీ కేంద్రాల బాధ

**అంగన్వాడీలకు గ్యాస్ బిల్లుల కటకట.... కట్టెపోయే దిక్కాయే ? నాలుగు సంవత్సరాల నుండి గ్యాస్, కూరగాయ బిల్లులు రాక అంగన్వాడీ టీచర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు, అసలే చాలీచాలని జీతాలు దానికి తోడు సర్వేలు, ఓటర్ నమోదు ఇలా అనేక కార్యక్రమాలలో అంగన్వాడీలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు, అయినా ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తుంది.**



**మర్రిగూడ, జనవరి 25 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలో 47 అంగన్వాడి కేంద్రాలలో గ్యాస్, కూరగాయల బిల్లులు నాలుగు సంవత్సరాలు నుండి రాకపోవడంతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులకు ప్రీస్కూల్ సర్వీసులతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తుండగా.. గర్భిణులు, బాలింతలకు రోజూ అన్ని రకాల పోషకాలున్న వేడివేడి భోజనాన్ని అందిస్తున్నారు. ఈ భోజనాన్ని వండేందుకు అంగన్వాడీ కేంద్రాలకు గ్యాస్ సిలిండర్, పొయ్యిలను ప్రభుత్వం ఇచ్చింది. వీటిని ఉపయోగించి రోజువారీగా పోషకాహారాన్ని అం దించే బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు అప్పగించింది.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని వడ్డించి పంపిణీ చేయడంలో గ్రామీణ కేంద్రాలే ముందు వరుసలో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లోని ఎక్కువ శాతం కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని సరుకుల రూపంలో లబ్ధిదారులకు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం వంట చేసి అప్పటికప్పుడు వడ్డిస్తున్నారు. సగటున రెండు నెలలకో సిలిండర్ను వినియోగిస్తున్నట్లు బిల్లులు రాకపోవడంతో టీచర్లు వ్యక్తిగతంగా డబ్బులు చెల్లించి సిలిండర్లు తీసుకుంటున్నారు. ప్రభుత్వ బిల్లు చెల్లించి ఆదుకోవాలని అంగన్వాడి టీచర్లు కోరుతున్నారు.

# నియోజకవర్గ ప్రజల మేలు చేయడమే నా జీవిత లక్ష్యం

- తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మోమిన్‌పేట, జనవరి 25 (జనం సాక్షి) :** ప్రజలకు మేలు చేయడమే నా జీవిత లక్ష్యం, నాకు ఎలాంటి ఆశలు లేవని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మోమిన్ పేట్ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 42 మంది లబ్ధిదారులకు 42,04,873 విలువ గల చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 19 మంది లబ్ధిదారులకు 8 లక్షల 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా 1.69 కోట్ల నాబార్డు వారి ఆర్థిక సహాయంతో నిర్మాణం చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము, కార్యాలయాన్ని స్పీకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ... పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని శాసనసభ సభాపతి హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధితో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లాకు 950 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని, మోమినిపేట్ మండలానికి 44 కోట్ల 56 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు వికారాబాద్ నియోజకవర్గానికి 12 వేల ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో విడతలో కూడా ఇంకా ఇల్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. సాగు యోగ్యంలో ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా కింద రెండు దఫాలుగా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జనవరి 26 నుండి రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మల్లారెడ్డి గూడ, చక్రం పల్లిల్లో 20 లక్షల చొప్పున నిర్మించే గ్రామపంచాయతీల భవన నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు గావించారు. ముందుగా మోమీన్ పేట మండల కేంద్రంలోని పద్మావతి పల్లె సినిమా పాఠశాల క్రికెట్ ప్లే గ్రౌండ్ ను స్పీకర్ ప్రారంభించి బ్యాటింగ్, బౌలింగ్ చేశారుఈ కార్యక్రమాల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి



అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, డైరెక్టర్ అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగలింగా చారి తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపిడిఓ విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ జిల్లా నాయకులు ఎన్ నరోత్తం రెడ్డి వేమారెడ్డి బాల్ రెడ్డి వెంకట్ రెడ్డి రాజశేఖర్ బి జానకి బాబు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ డిసిసి కార్యదర్శులు సురేందర్ మానయ్య వెంకటయ్య సిరాజుద్దీన్ హేరాజ్ పులిగారి బాబు అసలం సీఈవో శేఖర్ బాలయ్య రవి, హెల్ప్ ఆల్ సొసైటీ చైర్మన్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24 (జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు . ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తాసిల్దార్లను అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోగుల ప్రాణాలు కాపాడే శక్తి డాక్టర్లకు మాత్రమే ఉంది

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి)**
రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే అని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. డాక్టర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని, ప్రత్యేకించి దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు తదితర ఆస్పత్రులతో పాటు, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.అలాగే ఎక్కడైనా ఖాళీలు ఉంటే అవసరమైతే కాంటాక్ట్ పద్ధతిన భర్తీ చేయాలని జిల్లా



కలెక్టర్‌కు సూచించారు.వివిధ కారణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగులను ప్రభుత్వ వైద్యులు మాత్రమే కాపాడగలరని అన్నారు.జిల్లాలోని వైద్యులు ఉత్తమమైన సేవలను అందించి ప్రజలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్,డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# నేడు సంక్షేమ పథకాల పంపిణీకి శ్రీకారం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార బద్రత(రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఆత్మీయ బరోస పథకాలకు ఆదివారము శ్రీకారమ చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారము రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సుదీర్,లింగ్యా నాయక్ , ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకెర్ ప్రసాద్ , డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు పండుగను తలపించేలా ఏర్పాట్లు

- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేటి నుండి శ్రీకారం చుట్టడం జరుగుతుందని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు.ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణాన్ని తలపించేలా అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎంపిక చేసిన ప్రతి గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, సిపిఓ కిషన్, డిటిడిఓ శంకర్, డిఈఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, డిపిఓ నారాయణరెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, ఏవో సుదర్శన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రారంభం



**గద్వాల నడిగడ్డ, జనవరి 25 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేటి నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, మండల సాయి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతుల సుముఖత

- ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇవ్వడం అంగీకారమే
- కలెక్టర్ ను కలిసిన 30 మంది రైతులు
- ఫలిస్తున్న కలెక్టర్ సమలోచనలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 25 (జనం సాక్షి) :** మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం లగ చెర్ల గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు.శనివారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు లగచెర్ల గ్రామా రైతులతో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. ఈ రోజు మొత్తం 30 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం లగ చెర్ల గ్రామంలో ఉండే రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150




గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పదేళ్లుగా పడకేసిన పట్టణాభివృద్ధి పనులు

- ఒకే రోజు 43 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి) :** దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో 43కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు.మొదట పట్టణంలోని బాలానగర్ ఎర్రగుట్ట కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని వార్డులలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి, సిసి రోడ్లకు, కమ్యూనిటీ హాల్లో కోసం, మురికి కాలువల నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు.పట్టణంలోని అభివృద్ధి పనులలో ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవని పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు.గత పదేళ్ల బిఆరెస్ పాలనలో వనపర్తి పట్టణ అభివృద్ధి శూన్యం, నాడు పార్టీ నాయకులకే ఉండేదని నేడు పార్టీలో కతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతుందన్నారు.పట్టణంలోని 33 వార్డులకు వార్డు వార్డుకు తిరుగుతూ ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. పట్టణంలోని ప్రతి వార్డులోని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని, వీధి దీపాలు తాగునీటి సౌకర్యం, లాంటి మౌలిక కల్పిస్తామన్నారు.ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు



ప్రజలు శాలువాలతో, పూలమాలలతో సన్మానించుకున్నారు. మక్కాను సందర్శించుకుని వచ్చిన 6వ వార్డుకు చెందిన లియాకత్ అలీని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. రామాలయం సమీపంలోని 27వ వార్డుకు చెందిన బయ్య శేఖర్ చాట్ బండారు ఎమ్మెల్యే ప్రారంభించారు. పదవ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాగునీటి బోరోను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసుస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆ అవార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరేళ్ళ గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపొద్దు

- అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షకు దిగుతాం

**చేవెళ్ల, జనవరి 25 (జనంసాక్షి) :** చేవెళ్ల మున్సిపల్ లో ఊరేళ్ల గ్రామాన్ని కలుపొద్దని, ఇది పూర్తిగా అశాస్త్రీయమంటు మాజీ వైస్ ఎంపిపి కర్నె శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లు ఎండి జహంగీర్, ఉరడి నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ విట్టలయ్య, వార్డు మెంబెర్ చాను, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు శాసన సభ్యులు కాలే యాదయ్యను కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. శనివారం ఎమ్మెల్యే స్వగ్రామం చించెల్ పెట్ కు సుమారు ఐదు వందల మంది గ్రామస్తులతో కలిసి వెళ్లి ఈ మేరకు ఆయనకు విన్నవించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఊరేళ్ల గ్రామం మున్సిపాలిటిలో విలీనం చేయడం సరైన పద్దతి కాదన్నారు. ఊరేళ్ల ఇంకా గ్రామీణ పల్లె వాతావరణం గానే ఉందన్నారు. 300 మంది ఉపాధి హామీ కూలీలు రోజు కూలీ పనులకు వెళ్తారన్నారు. మున్సిపల్ లో గ్రామాన్ని కలిపితే ఉపాధి హామీ పథకం గ్రామంలో రద్దవుతుందన్నారు. మున్సిపల్ లో మా గ్రామాన్ని కలిపితే అన్ని విధాలుగా నష్టం జరుగుతుందని తెలిపారు. పల్లేలకు వచ్చే ప్రత్యేక నిధులు ఆగిపోతయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు, వ్యాపార



పన్నులు విపరీతంగా పెరిగిపోతయాని వివరించారు. అదేవిధంగా ఊరేళ్ల గ్రామం చేవెళ్ల రెవెన్యూ కు చాలా దూరంగా ఉందని చెప్పారు. చేవెళ్లకు అత్యంత సమీపంలో ఉండి, రెవెన్యూ కలిసి ఉన్న మల్లారెడ్డి గుడా, కందవాడ, పల్గుట్ట, పామేన గ్రామాలను వదిలి మా ఊరేళ్ల గ్రామాన్ని మున్సిపల్‌లో కలపడం సహేతుకంగా లేదన్నారు. మా గ్రామస్థుల అభిప్రాయాలు, మనోభావాలు గౌరవించాలని ఎమ్మెల్యే యాదయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మొండిగా ఊరేళ్లను మున్సిపల్‌లో కలిపేందుకు ముందుకు వెళ్తే అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షలకు దిగుతామని వారు పేర్కొన్నారు.

# బడి పిల్లలతో వెట్టి చాకిరి

- కంకర మోయించిన మహిళ ఉపాధ్యాయులు
- ముగ్గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి) :** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే బడి పిల్లల చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారు. మహిళా ఉపాధ్యాయులై ఉండి కూడా విద్యార్థినుల చేత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి కంకర మోయించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఏ పి హెచ్ బి కాలనీలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల చేత శుక్రవారం గంపలతో కంకర ముగించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ప్రాథమిక స్థాయి విద్యార్థుల చేత కంకర మోహించారు. జిల్లాలోని అనేక పాఠశాలల్లో కూడా విద్యార్థుల చేత ఉపాధ్యాయులు తమ సొంత పనులు చేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరిగిన సంఘటన జిల్లా విద్యాధికారి దృష్టికి వెళ్లడంతో పాఠశాలలో పనిచేస్తున్న మంజుల, శారద, నాగమణి (ఎస్‌జిటి) ఉపాధ్యాయులను డిఇఓ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ చేశారు.

### పుస్తకాలు పట్టే చేతులతో పనులు చేయిస్తారా..

సంగారెడ్డి ఏపీహెచ్‌బి కాలనీ-2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చేత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి కంకరా మోపించడంపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. విద్యార్థులను పని మనుషుల్లా మార్చేస్తున్న ఘటనపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాలు పట్టుకునే వయసులో కంకర మోయించడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో ని పాఠశాలలో జరుగుతున్న సంఘటనలను విద్యాశాఖ పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థుల చేత పనులు చేయించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### విద్యార్థుల ఘటనపై విచారణకు ఆదేశించిన కలెక్టర్

విద్యార్థులతో పనులు చేయిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులపై విచారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కార్మిక శాఖ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో సంగారెడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి సస్పెన్షన్ చేశారు. సంగారెడ్డి పట్టణంలోని ఏపీహెచ్‌బి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో పనులు చేయిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ముగ్గురిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం పాఠశాల సమయంలో పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న రాళ్లు ఇతర పనులను విద్యార్థులతో చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే కలెక్టర్ క్రాంతి వల్లూరు స్పందించారు. వెంటనే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించడంతో విచారణ జరిపిన జిల్లా విద్యాధికారి ఇందుకు కారణమైన పాఠశాల కు చెందిన ముగ్గురు ఎస్జిటి ఉపాధ్యాయులు మంజుల, శారద, నాగమణిలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సంబంధిత సమస్యపై కార్మిక శాఖ అధికారులతో విచారణకు కలెక్టర్ ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను విచారించారు.

## తూప్రాన్ గీతా స్కూల్‌లో వినూత్న ప్రదర్శన



**తూప్రాన్, జనవరి 25 (జనంసాక్షి) :** మతాలు వేరైనా మనుషులంతా ఒకటేననే భావన స్ఫురించేలా తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు అన్ని మతాలను ప్రతి బింభించే చిహ్నాలతో పాఠశాల మైదానంలో విద్యార్థుల ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది 76వ గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సుమారు 300 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్, ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ రావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ ఉపాధ్యాయులు అభినందించారు.

## కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

- నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, జనవరి 25 (జనంసాక్షి) :** కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో టియుఎఫ్ ఐడిసి నిధుల నుండి ఆరు కోట్ల రూపాయలతో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడాతూ పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి తన శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి రాష్ట్రంలోనే ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కమిషనర్ రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలి

- అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి
- భద్రాచలం ఐటిడిఏ ఏపీవో డేవిడ్ రాజ్



**భద్రాచలం, జనవరి 25 (జనంసాక్షి) :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు సంబంధిత యూనిట్ అధికారులతో కలిసి, ఈనెల 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులు, సిబ్బంది చేయవలసిన పనుల గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చే అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ అధికారికి ఎటువంటి బాధ్యతలు అప్పగించారో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎటువంటి పొరపాట్లు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ముఖ్యంగా అతిథులకు, అధికారులకు, విద్యార్థిని, విద్యార్థులకు కూర్చోవడానికి సరైన సీట్లు ఏర్పాటు చేయాలని, స్టేజ్ డెకరేషన్, మంచినీటి సౌకర్యంతో పాటు పత్రికా విలేకరులకు ప్రత్యేక మైన సీటింగ్ అరేంజ్మెంట్, అదేవిధంగా పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా వారికి అప్పగించిన పనులను సంబంధిత అధికారులు సిబ్బందితో చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, టి ఏ శ్రీనివాస్, డిటిఆర్ ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తా..

**వనపర్తి, జనవరి 25 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రమైన వనపర్తి మున్సిపాలిటీలో అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడించారు. శనివారం 30వ వారులో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం వసతున్నందున తాగునీటికి ఎద్దడి రాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వీధి దీపాలను ఎప్పటికప్పుడు వేయాలని, మురుగు కాల్వలను, రోడ్లను శుభ్రం చేయడంలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లను, రోడ్లు భవనాల శాఖ అధికారులను పురమాయించామని అన్నారు. అన్ని వార్డుల్లో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఇవన్నీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. 30వ వార్డు అభివృద్దిలో ముందుండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేశ్ కుమార్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్‌తో పాటు వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడం మహాభాగ్యం

- ఇబ్రహింపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి చందు



**ఇబ్రహీంపట్నం, జనవరి 25 (జనంసాక్షి) :** ఐదు సంవత్సరాల పాలనలో సహకరించిన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతినందు కృతజ్ఞతలు తెలిపారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లపాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించామని, ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధిని ఆపకుండ ఐదేండ్ల పదవీ కాలంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని రూ. 169.20 కోట్లతో అభివృద్ధి చేశామని మున్సిపాలిటీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతినందు అన్నారు. నేటితో మున్సిపాలిటీల పాలకవర్గం పదవి కాలం పూర్తి అయినా సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కప్పరి స్రవంతినందు అధ్యక్షతన పాలకవర్గం, అధికారులతో వీడుకోలు సభను నిర్వహించారు. మున్సిపల్ అధికారులు చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లను సన్మనించారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనది

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ బ్యూరో, జనవరి 25 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఓటర్ల దినోత్సవం" కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని,18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని,ఓటు హక్కుకలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఎన్నికల్లో నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని, మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని అన్నారు.ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని,ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిచేత ఓటు హక్కు కలిగి ఉంటామని,ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నూతన సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి



**నల్లగొండ టౌన్, జనవరి 25 (జనంసాక్షి) :** నల్లగొండ మున్సిపాలిటీలోని మున్సిపల్ కౌన్సిల్ నూతన సమావేశ మందిరాన్ని శుక్రవారం రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా పట్టణంలోని బీట్ మార్కెట్లో స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించారు. బిటిఎస్ శ్రీనివాస్ కాలనీలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనం ను ప్రారంభించారు. ప్రభుత్వ హాస్పిటల్లో పలు సమస్యలను తెలుసుకొని హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ స్టెబిలైజేషన్ రూమ్,కంప్రెషవ్ లొకేషన్ మేనేజ్మెంట్ సెంటర్ రూమ్ ప్రారంభించారు.స్థానిక కలెక్టరేట్లోని ఇందిరమ్మ శ్రీ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి వారంలో 36 కోట్లతో నూతన కలెక్టరేట్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అధికారులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ముసుగులో వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి



- ఏసీపీని కోరిన కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్
- డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదులు చేయండి

**కూకట్‌పల్లి, జనవరి 25 (జనంసాక్షి) :** గౌరవప్రదమైన జర్నలిజం వృత్తిని అప్రతిష్టపాలు చేస్తున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, జర్నలిస్టులది అతి కీలకమైన పాత్ర అని చెప్పారు. కానీ ఈ మధ్యకాలంలో కొత్త దోరణిలతో జర్నలిస్టుల విలువలు మస్కబారే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు అండగా నిలవాల్సిన జర్నలిస్టులే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తుండడం విచారకరమన్నారు. సమాజంలో ఈ పోకడలతో జర్నలిస్టులు అంటే సామాన్యులకు చులకన భావం ఏర్పడుతుందని ఆవేదన చెందారు.

జర్నలిస్టుల విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని ఏసిపిని కోరారు. జర్నలిజం ముసుగులో అక్రమ మార్గంలో వసూళ్లకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట్, జనవరి 25 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పథంలో నడిపించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బైర్ఖాన్‌పల్లి గ్రామంలో ద్వాక్రా, అంగన్వాడీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొత్తపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్ఎస్ఏ నిధులు 39 లక్షలతో మంజూరైనా అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. శివశరణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్ల ను ప్రారంభించారు. నిర్దవెళ్ళి గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు పది లక్షలతో మంజూరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘ భవన నిర్మాణానికి, సుందరాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, తొమ్మిది రేకుల గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు 10 లక్షలతో మంజూరైన ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. తొమ్మిది రేకుల నుండి కాకునూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆజాం అలీ, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్, పిఆర్ ఏఈ నర్సింగ్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిప్పిశెట్టి కరుణాకర్, భాస్కర్ గౌడ్, నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి, బీస కరుణాకర్ రెడ్డి, లంకాల సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్, యెన్నం శ్రీధర్ రెడ్డి, వై. గిరియాదవ్, రామ్ రెడ్డి, పట్లూరి ఉమామహేశ్వర్, తైద పర్వతాలు, కోడూరు రాములు, ఎస్. రూప్లా నాయక్, బండెల రాజేందర్ రెడ్డి, రావుల పెంటయ్య, రమేష్, త్రిప్పిశెట్టి సుదర్శన్, తుమ్మల గోపాల్, వెంకటేష్, రాజశేఖర్ గుప్తా , నరసింహులు, యారం భాస్కర్ రెడ్డి,



మనోహర్ గౌడ్, తుక్కుగూడెం ఆనంద్ రెడ్డి, తలసాని పవన్ కుమార్ రెడ్డి, కొట్టం నరేందర్ రెడ్డి, రంగు శంకర్, కొత్తపేట ఉస్మాన్, కడ్తాల శ్రీధర్, వి. కిషన్ నాయక్, గుండెగళ్ళ అంజయ్య, ఎదిరే నాగేశ్వర్, వెంకట్ రెడ్డి, నాగిళ్ల భాస్కర్, నరసింహారెడ్డి, శ్రీనాథ్, అమేర్, నరసింహ, సురేష్, భీమయ్య, రాఘవేందర్, ముత్యాలు, అంజయ్య, జంగయ్య, గణేష్, సాయిలు, లాలమోని చంద్రయ్య, మల్లేష్ యాదవ్, నేదునూర్ శ్రీను, ప్రకాష్ చారి, అఖిల్, శ్రీశైలం, కోడూరు నరసింహులు, కుమార్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
26 జనవరి 2025

# ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఓటు



**పిట్లం,జనవరి25,(జనం సాక్షి)**

ప్రజాస్వామ్యానికి మూలస్థంభం ఓటు అని మండల తహసిల్దార్ వేణుగోపాల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పౌరులుగా,ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని,వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ సత్యనారాయణ,గిర్ధవర్ శీతల్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం



**కమ్మర్పల్లి25జనవరి(జనంసాక్షి)**

మండల కేంద్రంలో శనివారం రోజున 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమ్మర్పల్లి తహసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థుల తో తాహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించి నేషనల్ ఓటర్స్ స్లోగన్ ఇస్తూ బస్టాండ్ వద్ద మానవ హారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఓటర్ దినోత్సవ ప్రాధాన్యత గురించి తెలిపారు.కొత్త ఓటర్ల కు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. బూత్ లెవెల్ అధికారులకు నేషనల్ ఓటర్స్ డే ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఫారెస్ట్ ఆఫీసర్ మహిళా సమైక్య అధికారులు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ పరిమితి వరకే వాడాలి



**కమ్మర్పల్లి25జనవరి(జనంసాక్షి)**

సెల్ ఫోను పరిమితి వరకే వాడాలని ఎస్ఐ అనిల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం రోజున కోనసముందర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమైన దశ అని ఈ దశలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. అలాకాకుండా సోషల్ మీడియా ఇన్స్టగ్రామ్ ,ఫేస్బుక్ ,వాట్సాప్ ను విద్యార్థులు ఎక్కువగా ఉపయోగించడంతో చదువు పైన శ్రద్ధ పోయి దుర్వ్యాసనలయిన మత్తు పదార్థాలైన గంజాయికి ఆకర్షితులయ్యే అవకాశం ఎక్కువగా ఉందని విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మన ఎదుగుదలకు ఉపయోగించుకోవలె తప్ప జీవితాలు నాశనం చేసేలాగా ఉండొద్దని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏమైనా ఇబ్బందులు ఉంటే షీ టీం కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుపాల్,

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నసీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది,ఐకెపి అధికారులు గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ బోధన్ అభివృద్ధికి సహకరించలేదు

**బోధన్, జనవరి 25 ( జనంసాక్షి )**





: మా ఐదేళ్ల పదవీకాలంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ బోధన్ అభివృద్ధికి ఏమాత్రం సహకరించక పోగా మమ్మల్ని చాలా ఇబ్బందుల పాలు చేశారని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి దంపతులు స్పష్టం చేశారు. శనివారం బోధన్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ల వీడ్కోలు సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు తమ పదవీకాలంలో జరిగిన సంఘటనలను, చేసిన అభివృద్ధి పనులను, ప్రజలకు ఇంకా చేయాల్సిన పనులను సభాముఖంగా వివరించారు. కొంతమంది కౌన్సిలర్లు ప్రజలకు తాము ఏమి చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అయితే తమ పదవీ కాలంలో పారిశుధ్య కార్మికులు చేసిన పనులతోనే తమకు గుర్తింపు వచ్చిందని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ మాట్లాడుతూ, బోధన్ పట్టణ అభివృద్ధి కోసం తమ ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. అయితే తమ పదవి కాలంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ అభివృద్ధి పనులలో సహకరించిన దాఖలు లేవన్నారు. అంతేకాకుండా తమల్ని ఇబ్బంది పాలు సైతం చేయడం జరిగిందని అయినప్పటికీ వార్డు కౌన్సిలర్లు, ప్రజల సహకారంతో తాము బోధన్ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని తూము పద్మ వివరించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరున్నుందని ఆమె స్పష్టం చేశారు. మునుముందు సైతం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో బోధన్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటానని తూము పద్మ శరత్ రెడ్డి వివరించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు,

మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య జవానులతో పాటు విలేకరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ కౌన్సిలర్ ల పదవీ విరమణ మహోత్సవం

## ప్రజల్లో ఉంటే అధికారంలో ఉన్నట్టే
## ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోండి
## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25 (జనం సాక్షి)**



కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్ ర్సన్ మున్సిపల్ కౌన్సిలర్ల పదవి విరమణ మహోత్సవం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్ర సమీపం లోని పర్ణిక ప్యాలెస్ లో పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కౌన్సిలర్లు ప్రజలల్లో ఉంటే రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నట్టేనని ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారంలో ఉండవలసిన అవసరం లేదన్నారు. గత తొమ్మిది నెలల కాలంలోనే గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి చైర్పర్సన్ గా ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి కామారెడ్డిని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారన్నారు. మీ పదవి ముగిసిన తర్వాత కూడా మీరు ప్రజల కోసం ప్రతి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో పాలుపంచుకొని ప్రజల సమస్యలను తీర్చడానికి ముందుం ఉండాలన్నారు. గత పదివీ కాలంలో కామారెడ్డి చాలా వెనుకబడిపోయిందని దానిని మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే 93 కోట్లతో కామారెడ్డి ని అభివృద్ధి చేయడం జరిగిందని కామారెడ్డి లో నీటి ఎద్దడిని నివారించేందుకు 1993, 94 సంవత్సరంలోనే బుర్ర మత్తడి నుండి నీరును, జలాల్పూర్ నుండి గోదావరి జలాలను 240 కోట్ల ఖర్చుతో కామారెడ్డి తాగునీటి కోసం తీసుకురావడం జరిగిందన్నారు. కామారెడ్డికి గోదావరి జలాలు రావడానికి పైపులు తరచూ పగిలిపోతూ ఇబ్బందులకు గరి అవుతుందని వాటి స్థానంలో కొత్త పైపులను వేసి తీసుకువచ్చేందుకు నూతన పైపు లైన్లను వేయడం జరుగుతుందని, ఈ లైన్లు పూర్తయితే కామారెడ్డి పట్టణంలో 20 సంవత్సరాల వరకు నీటి కొరత ఉండదన్నారు. త్వరలోనే మెగా కన్స్ట్రక్షన్ కంపెనీతో సమావేశమై చర్చలు జరపడం జరుగుతుందని అన్నారు. అమృత్ పథకం కోసం 383 కోట్ల నిధుల ఖర్చు అవుతుందని అంచనా వేశామని, త్వరలోనే రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ స్పందనకు సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మిగిలిపోయిన ఆరు వార్డుల్లో ఒక్కొక్క సీసీ రోడ్డుకు 10 లక్షల చొప్పున కేటాయించడం జరుగుతుందని వీటి పనులను ప్రారంభించి పూర్తి చేసి ప్రస్తుతం పదవి విరమణ పొందిన కౌన్సిలర్లతోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందుకు మీరు ఏం చింతించవలసిన అవసరం లేదన్నారు. కామారెడ్డికి అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంటే ఓ వ్యక్తి అడ్డుకోవడం ద్వారా సిసి రోడ్ల బిల్లులు బోర్ల బిల్లులు ఆగిపోయాయని ప్రస్తుతం బోరు వేయాలంటే ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో రాజకీయాలు మాట్లాడం సరికాదని తర్వాత మాట్లాడుకుందామన్నారు.అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాము

కామారెడ్డిని అభివృద్ధి చేస్తామని నమ్మి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఈ అవకాశాన్ని తమకు ఇచ్చారని, ఈ తొమ్మిది నెలల కాలంలోనే కామారెడ్డిని ఐదు సంవత్సరాలలో చేసే అభివృద్ధిని చేశామన్నారు. కామారెడ్డి ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమకు మరొకసారి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా షబ్బీర్ అలీని కోరారు. అనంతరం పదవీ విరమణ చేసిన కౌన్సిలర్లను షబ్బీర్ అలీ జ్ఞాపికలను అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వనిత రవి, కమిషనర్ స్పందన, డిసిసి చైర్మన్ కైలాస్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ ఆఫీజ్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాలు ప్రారంభం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24 (జనం సాక్షి)**



ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాలు ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలని,ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలనినూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్షించిన సిఎస్ జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు, అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు.జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.

4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ ని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.

4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని,ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 535 గ్రామ సభలు, 80 వార్డు సభలు నిర్వహించడం జరిగిందని,

రేషన్ కార్డుల.కొరకు 54,534, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 28,653, రైతు భరోసా కోసం 2,653, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 18,098 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసిబ్లాబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి.

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 25 (జనంసాక్షి):**



18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు స్వచ్ఛందంగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ అన్నారు శనివారము ఓటర్ దినోత్సవ సందర్భంగా ఆయన అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కుల మత ప్రాంతాలు వర్గ విభేదాలకు అతీతంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి భారత ఎన్నికల సంఘం ఓటు హక్కు కల్పిస్తుందన్నారు.గత ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకు న్నారన్నారు. దేశంలో 99 కోట్ల మంది ఓటర్లు నమోదయారన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని కోరారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్ద న్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశం ఉంద న్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు విద్యార్థులతో ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ రజిత, ఎలక్షన్ నాయబ్ తాసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

**నిజంసాగర్ జనవరి 25 (జనంసాక్షి)**



నిజం సాగర్ మండలంలోని పలు అభివృద్ధి పనులకు శనివారం నాడు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు భూమి పూజలు చేశారు. మండలంలోని మంగళూరు, నర్సింగరావు పల్లి, వెలగనూర్ గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపండారి,అనిస్ పటేల్, నర్సింగరావు పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్ రెడ్డి, రమేష్ గౌడ్,జగన్, మంగళూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగర్ మంగ్లీ సందడి

**గాంధారి జనవరి 25 జనం సాక్షి**



మధుర లంబాడీలకు వేషధారణ తో సందడి గాంధారి మండలం చద్మల్ తండాలో సింగర్ మంగ్లీ సందడి చేశారు. మధుర లంబాడీల వేషధారణతో పాటను షూటింగ్ చేసేందుకు పరిసరాలను పరిశీలించినట్లు తండావాసులు తెలిపారు. తండాకు వచ్చిన సింగర్ మంగ్లీకి స్థానిక తండావాసులు మధుర లంబాడీల దుస్తులను ఆమెకు బహుకరించారు. మరో వారం రోజుల్లో షూటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర లంబాడ నాయకులు తాన్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ బజన్, సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక జనవరి 25 (జనం సాక్షి)**



వీణవంక మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.శనివారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీధర్,డిప్యూటీ తాసిల్దార్ నిజామొద్దీన్,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, ఆర్ఐలు రవి.జూనియర్ అసిస్టెంట్ విక్రమ్ తోపాటు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.**

**ములుగు ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి)**

: నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు- నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**నిర్మల్ బ్యూరో, జనవరి25 (జనంసాక్షి)**



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శనివారం కందుల కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోం భీంరెడ్డి తో కలిసి ప్రారంబించారు.రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు. నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మె రాజు, జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా సరస్వతి పుష్కారాల పనులు పూర్తిచేయాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

వచ్చే ఏప్రిల్ 30వ వరకు సరస్వతి పుష్కారాల పనులన్నీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కారాలు, ఫిబ్రవరిలో నిర్వహించనున్న కుంభాభిషేకం కార్యక్రమాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతి రాజ్, వైద్య, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పనులను



సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా పుష్కరాలకు విచ్చేయు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రతివిభాగం సమన్వయంతో పని చేయాలని, ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. కేటాయించిన పనులకు సోమవారం టెండర్ ప్రక్రియ చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్ 4, మిషన్ భగీరథ 15, దేవాదాయ 28, విద్యుత్ 11, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ 7 మొత్తం 65 పనులకు పరిపాలన పరమైన అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 7 నుండి 9 వరకు జరుగనున్న కుంభాభిషేకం మహోత్సవాల నిర్వహణకు ఫిబ్రవరి 2వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మారుతి పాల్గొన్నారు.

# రెండు కొండగొర్రె పిల్లలు స్వాధీనం





**హన్మకొండలోని కాకతీయ జూపార్కుకు తరలించిన అటవీశాఖ అధికారులు**

**మంగపేట జనవరి 25(జనంసాక్షి)**

అడవికి మేతకు వెళ్లిన మేకల మందలో రెండు కొండగొర్రె పిల్లలు కలిసి ఇంటికి వచ్చిన సంఘటన మండలంలోని కోమటిపల్లిలో చోటుచేసుకుంది. మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన ఓ మేకల కాపరి శుక్రవారం ఉదయం అడవికి మేత కొరకు మేకలు, గొర్రెలు తోలుకెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో మేకల మందతో కలిసి ఇటీవలే పుట్టిన రెండు కొండ గొర్రె పిల్లలు ఇంటికి రావడంతో రెండు కొండ గొర్రె పిల్లలను గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లోనే ఉంచుకున్నాడు. ఆ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు శనివారం ఉదయం మేకల కాపరి ఇంట్లో తనిఖీ నిర్వహించగా రెండు కొండగొర్రె పిల్లలను కనిపించడంతో వెంటనే వాటిని స్వాధీనం చేసుకొని మండల అటవీ రేంజ్ కార్యాలయం తరలించినట్లు ఇంచార్జ్ మండల అటవీశాఖ క్షేత్రస్థాయి అధికారి అశోక్ కుమార్ తెలిపారు. అనంతరం రెండు గొర్రె పిల్లలు చిన్న పిల్లలు అయినందున పోషణ రక్షణ నిమిత్తం హన్మకొండ లోని కాకతీయ జూలాజికల్ పార్క్ కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అటవీశాఖ అధికారి కోటేశ్వరరావు, బీట్ ఆఫీసర్స్ ప్రశాంత్ కుమార్, నవీన్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# జండాలు పక్కకు పెట్టినం అభివృద్ధి జండా పట్టినం అని చెప్పిన బండి సంజయ్

**కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతోనే స్మార్ట్ సిటీ**
**800 కోట్ల అభివృద్ధి పనుల్లో 400 కోట్ల రాష్ట్ర వాటా ఉంది.**
**ఎంపీగా ఉన్నప్పుడు సోయిలేని సంజయ్కు.. స్థానిక ఎన్నికల పుణ్యమాని జ్ఞానోదయం కలిగిందా?**
**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 25 (జనం సాక్షి) :**

జండాలు పక్కకు పెడుదాం అభివృద్ధి జండా పడుదాం అన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ నగర ప్రజలను తప్పుదోవ కు తెరలేపాడని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి సభలో జెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని చెప్పిన సంజయ్, బిజెపి ఎన్నికల ప్రచార సభ మాదిరిగా నగరంలో ఫ్లెక్సీలు కట్టి, హోర్డింగులతో నింపడమే నిదర్శనం అన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు బండి సంజయ్ కి అభివృద్ధి గుర్తుకు రాలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అకస్మాత్తుగా నగర ప్రజలపై సవతి తల్లి ప్రేమను మొలకపోసినట్టు ఇప్పుడు అకస్మాత్తుగా జ్ఞానోదయం కలగడం హాస్యాస్పదమన్నారు. సభ సక్సెస్ అయిన, సంజయ్ సఫలం కాలేదని తెలిపారు. సుమారు 800 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ అభివృద్ధి



పనులు జరగగా ఇందులో కేంద్రం వాటా 50% రాష్ట్ర ప్రభుత్వ వాటా 50% శాతం ఉంటుందని కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగినట్టు ప్రజలను కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ మభ్యపెట్టడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న సంజయ్ కి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ఒక్క పనైనా కరెక్ట్ గా చేసి పూర్తి చేయాలని సవాల్ విసిరారు. 800 కోట్లలో 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య వాటా లేదా అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా డబ్బులను విడుదల చేసిన విషయాన్ని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రోటోకాల్ అంశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి నిర్మిత పనికి రాదని చేయి మాదే కన్ను మాదే కాబట్టి ఇది మరోసారి పునరావృతం కాకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇది సున్నితమైన హెచ్చరికగా భావించాలన్నారు. ఎవరో చెప్పారని రాష్ట్ర మంత్రుల విషయంలో, ప్రోటోకాల్ అంశంలో జిల్లా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా పాలన గ్రామ సభలపై ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేయడం చూస్తుంటే కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుందని ఎద్దేవ చేశారు. ఉనికిని చాటుకునేందుకే బిజెపి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. గత 10 ఏండ్లుగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు కూలీలకు భరోసాను, ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో ప్రజలు పెద్ద ఎత్తున గ్రామసభలకు హాజరవుతున్నారని దరఖాస్తుల స్వీకరణలో స్వల్పంగా లోటుపాట్లు చోటు చేసుకుంటే దాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ప్రతిపక్షాల బుద్ధిహీనత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు బతికి ఉన్నాయని తెలిసేందుకే రేవంత్ రెడ్డి సర్కారు ను విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ చేయూత పథకాలకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియని ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మండల పరిషత్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు ప్రజలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రజలు దరఖాస్తులు పెట్టే అంశంలో ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, నర్సి రెడ్డి, తమ్మిడి ఎజ్రా, కుర్ర పోచయ, కీర్తి కుమార్, కొట్టె ప్రభాకర్, అజయ్, మసుమ్, ఖలీల్, భారీ, బషీర్, సాయిరాం, అస్తపురం తిరుమల, ఊరడి లత, షబానా, రజిత రెడ్డి, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన కంపెనీగా భావించి పనులు చేయాలి

**కాసిపేట -2వ గని మేనేజర్ లక్ష్మీనారాయణ**

**బెల్లంపల్లి, జనవరి 25 (జనంసాక్షి)**



బెల్లంపల్లి నియోజకవర్గం మందమర్రి ఏరియాలోని కాసిపేట -2వ గనిలో మేనేజర్ లక్ష్మీనారాయణ శనివారం కార్మికులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రక్షణ మరియు ఉత్పత్తి, ఈ సంవత్సరం గనికి సంబంధించి ఇంక సాధించవలసిన ఉత్పత్తి విషయాల పై కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ నెల లో రక్షణలో మరియు ఉత్పత్తిలో మంచి ప్రతిభా కనబరిచిన కొంతమంది ఉద్యోగులకి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదేవిధంగా రిలే షిఫ్ట్ లా వారీగా ఉద్యోగుల యొక్క గైర్హాజర్ శాతాన్ని తగ్గించి ఉత్పత్తిలో గనిని సింగరేణి సంస్థ ఎదుగుదలకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, ఉత్పత్తి సాధించే సమయంలో, ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, రక్షణ అధికారి, వెల్ఫేర్ ఆఫీసర్, ఇంజనీర్, సర్వేయర్ మిగతా ఉన్నతాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం .. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ ప్రతినిధి, జనవరి 25 (జనం సాక్షి)**

ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా జడ్జీ నిర్మల గీతాంబ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఓటర్లు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) హాల్ లో నిర్వహించిన సమావేశానికి జిల్లా జడ్జి గౌరవ బి.వి నిర్మల గీతాంబ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొన్నారు. ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఫ్లాష్ మబ్ అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల ప్రధాన కమిషన్ రాజీవ్ కుమార్ సందేశాన్ని పిపిటి ద్వారా ప్రజలకు వినిపించారు. అనంతరం ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి శాలువాలు పూలమాలలతో సన్మానించడం జరిగింది. జూనియర్ ఓటర్స్ కి ఓటర్ కార్డును అందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ బీ.వీ.నిర్మల గీతాంబ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఫండమెంటల్ రైట్ అని, ప్రజాస్వామిక దేశంలో మనం స్వేచ్ఛ సమానత్వం మనం అనుభవిస్తున్న తీరుని చూసినట్లయితే బయటి దేశాలతో పోలిస్తే మనం ఎంతో ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తుందని వారు అన్నారు. దేశ అభివృద్ధికి మంచి నాయకులను ఎన్నుకోవడంలో మనకు ఓటు అనేది వజ్రాయుధాన్ని ,18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటును ఉపయోగించు



కోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గత ఎన్నికల లో జిల్లా యంత్రాంగం టీంవర్క్ చేసినందుకు ఈ రోజు హైదరాబాదులో నిర్వహించనున్న స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కి అవార్డు ప్రకటించడమైనదని, దాని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. (అర్బన్ ఆపతి) నగర ఉదాసీనత వైఖరి నరగల్లో నే కనిపిస్తుందని దానిని విడనాడి ప్రతి ఒక్కరూ ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు ఆపతి వలన నేను ఒక్కరినే ఓటు వేయకపోవడం వలన జరిగే నష్టం ఏముంది, అనే ఆలోచనలు ప్రతి ఒక్కరికీ కలిగినట్లయితే ఓటులో నాణ్యతలోపంతో పాటు నిజమైన నాయకుణ్ణి

**వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబ**
**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

ఎన్నుకోలేకపోతామని, అలా కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకున్నట్లయితే ఒక మంచి నాయకున్ని ఎన్నుకున్న వాళ్లమవుతామని, జిల్లా కలెక్టర్ అన్నారు. ఓటు అనే వజ్రాయుధాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని దీని విలువలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం పెంచేందుకు జిల్లా యంత్రాంగం అంతయు టీం వర్క్ చేసి ఓటు శాతాన్ని 3.8% ఓటు పెంచుకోగలిగామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం సంతకాల సేకరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, డి ఆర్ వో విజయలక్ష్మి, తాసిల్దార్ లో ఇక్బాల్,నాగేశ్వర్ రావు, డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, డివైస్ ఓ సత్యవాణి, జెడ్ పి సీఈవో రామ్ రెడ్డి,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగల బీభత్సం రెండు ఇళ్లల్లో చోరీ

**రెండు తులాల బంగారం,ముప్పై తులాల వెండి,ముప్పై వేల నగదు మాయం**

**రేగొండ,జనవరి 25 (జనం సాక్షి)**



: మండలంలోని పోచంపల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ఎవరు లేని సమయంలో మిట్ట మధ్యాహ్నం మడికంటి లక్ష్మి, పోరెడ్డి దేవేందర్ రెడ్డి ఇళ్ళలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి తిరిగివచ్చిన బాధితులు పగిలిన తాళాలు,బీరువాలను చూసి కంగుతిన్నారు.వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.కాగా రెండు తులాల బంగారం,ముప్పై తులాల వెండి,ముప్పై వేల నగదు దొంగలించినట్లు తెలుస్తుంది.

# ఐటిడిఏ మూల మలుపుల వద్ద దిగబడిన భారీ వాహనం..

**ఏటూరునాగారం, జనవరి 25 (జనంసాక్షి)**

: ఏటూరునాగారం ఐటీడీఏ మూలమలుపుల వద్ద శనివారం తెల్లవారుజామున భారీ వాహనం దిగబడింది. దీంతో ప్రధాన అర్థదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వెంటనే సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్ఐ తాజాదిన్ స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జెసిబి సహాయంతో ట్రాఫిక్ క్లియర్ చేయించారు. 163 వ జాతీయ ప్రధాన రహదారి భారీ వాహనాలు ఇసుక లారీలు నిత్యం ప్రయాణించడం ద్వారా ప్రధాన రహదారి పై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఏటూరునాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికీ నాలుగు సార్లు ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను స్వచ్ఛందంగా ముందుకు



**ఎక్కడి అక్కడే నిలిచిపోయిన వాహనాలు..**
**వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్సై తాజుద్దీన్.**

వచ్చి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గుంతలను పూడ్చారు.

ప్రజా రక్షణే బాధ్యతగా పనిచేస్తున్న పోలీసుల సేవలను ప్రజలు కొనియాడుతూ అభినందిస్తున్నారు. పూర్తిస్థాయిలో పటిష్టంగా జాతీయ ప్రధాన రహదారి ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇట్టి ఐటిడిఏ మూల మలుపుల వద్ద రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
26 జనవరి 2025

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ప్రమాదాలకు దూరంగా ఉండాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- జర్నలిస్టులకు హెల్మెట్లు అందచేసిన మంత్రి



**వరంగల్ బ్యూరో, జనవరి 25 (జనం సాక్షి) :** రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ నుంచి భద్రకాళి దేవాలయం ఆర్చి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీని వరంగల్ పోలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్ లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియచేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యంతోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని ఆమె సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని అన్నారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, నెహ్రూ యువకేంద్ర అధికారి అన్వేష్, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, సీఐలు తుమ్మ గోపి, షుకుర్, మండల పరశు రాములు, పోలీస్ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




**హైదరాబాద్, జనవరి 25 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకొని దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ గౌ. జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నేషనల్ ఓటర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ముందుగా పోలీసు వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఎన్నికల నిర్వహణలో ఓటరు జాబితా అత్యంత ప్రధానమైనదని పేర్కొన్నారు. మనది ప్రజాస్వామ్య దేశమని, తెలంగాణలో అందరి సహకారంతో సాఫీగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయన్నారు. ఎన్నికల కమిషన్ ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయడం జరిగిందని తెలిపారు. యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తించి, ఎన్నికల ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యన్ని పరిరక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో వివరించి, అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు ఎలక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికలకు సంబంధించిన వివరాల స్టాటికల్ రిపోర్ట్ బుక్ ను రిలీజ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆయా జిల్లా కలెక్టర్లకు, అధికారులకు, బూత్ స్థాయి అధికారులకు అవార్డులు అందజేశారు. క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీలలో రాష్ట్రస్థాయిలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బందికి మెమోంటో, అవార్డులను అందజేశారు. అంతకుముందు భారత ప్రధాన ఎన్నికల అధికారి సందేశాన్ని వినిపించారు. స్టేట్ ఐకాన్స్ తో చేసిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ సి ఈ ఓ లు సత్యవాణి, హరి సింగ్, అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, చీఫ్ వెటర్నరీ అధికారి డా.అబ్దుల్ వకీల్, డిసిలు రజినీకాంత్ రెడ్డి, ప్రశాంతి, అధికారులు, సీఈఓ కార్యాలయ అధికారులు, విద్యార్థులు, ఎన్ సి సి విద్యార్థులు, యువత, వివిధ వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో గందరగోళం!

- జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయంటూ అధికారులను నిలదీసిన గ్రామస్తులు




**చెన్నారావుపేట, జనవరి 25 (జనం సాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ గందరగోళంగా మారింది. శనివారం పాపయ్యపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఉపాధి హామీ ఈసీ సిరిమల్లె కిషోర్ కుమార్ లు పాల్గొని అర్హులైన వారి జాబితాను చదివి వినిపించారు. దీంతో జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని గ్రామస్తులు కొంతమంది అధికారులను నిలదీశారు. అంతేకాక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో ఉపాధి హామీ పనికి వెళ్ళని వారి పేర్లు వచ్చాయని పనికి వెళ్లిన వారి పేర్లు జాబితాలో రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. అనంతరం చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గొడవ పడుతున్న వారిని సముదాయించారు. అనంతరం ప్రజాపాలన గ్రామ సభకు వెళ్లిన అధికారులు సభ ముగించి వెళ్లిపోయారు. ఇప్పటికైనా గ్రామంలో అర్హులైన వారందరి పేర్లను జాబితాలో చేర్చి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అంజద్ ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు, ఏఈఓ తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ కన్నం తిరుపతి, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మాకు చావే శరణ్యమా?

- సింగరేణి మారుపేర్ల బాధితుల ఆవేదన



**భూపాలపల్లి, జనవరి 25 (జనం సాక్షి):** తమకు చావే శరణ్యమా? అని సింగరేణి మారుపేర్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో సింగరేణి మారుపేర్ల బాధితులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్క శ్రావణ్, తిరుమల శ్రీనివాస్ పెంట కుమార్ యాదవ్‌లు మాట్లాడారు. సింగరేణిలో గత 14 సంవత్సరముల నుండి సుమారు 3000 మంది మారుపేర్లతో విద్యార్హతలు , అంగవైకల్యానికి సంబంధించిన, వారు ఇబ్బంది పడుతూ గని నుండి మొదలుకొని జి ఎం ఆఫీస్ , కార్పొరేట్ ఆఫీస్, చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన యజమాన్యానికి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై అన్ని 5 జాతీయ సంఘాలు కూడా సంతకాలు చేసి యజమాన్యానికి ఇచ్చారని, ఆ సందర్భంలో వారం రోజుల్లో ప్రకటిస్తానని కూడా మాట ఇచ్చి సంవత్సరాలు గడిచిన అమలుకు నోచుకోలేదని అన్నారు. ఈ విషయంపై ఎన్నికల సమయంలో భూపాలపల్లి సాక్షిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాట ఇచ్చారు. సింగరేణి ప్రాంత ఎమ్మెల్యే అసెంబ్లీలో మారుపేర్ల సమస్యల గురించి మాట్లాడాలని కోరారు. 30 సంవత్సరాలుగా తమ తండ్రులు సింగరేణి కీ సేవలందించి మెడికల్ ఇన్వాల్యుడై, ఈపిఆర్ లో తమ పేరు ఉన్న విజిలెన్స్ లో ఎంక్వైరీ తో నిత్యం ఇబ్బందులు పడుతున్న , కొన్ని నెలల క్రితం శ్రీధర్ అనే వ్యక్తి ఉద్యోగ రాదనే బాధతో మృతి చెందాడని, కొన్ని రోజులకు వాళ్ళ నాన్న కూడా మృతి చెందారని గుర్తు చేశారు. ఈ విధంగానే బాధ్యత కుటుంబాలు నిత్యం కుటుంబ పోషణ భారంగా మారుతూ కనీసం తీర్చుకోలేక చావే శరణ్యంగా ఉందన్నారు. ఇకమీదటైనా మా సమస్యను పరిష్కరించాలని లేదంటే కార్పొరేట్ ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని చావడానికి కూడా వెనకాడమని యజమాన్యానికి బాధతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు ప్రదీప్ వర్మ ,సంతోష్ కుమార్ , ఓం ప్రకాష్ , రంజిత్ , రాజు , కార్తీక్ , సందీప్, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# 38వ జాతీయ క్రీడల్లో తెలంగాణ ముందంజ

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, జనవరి 25 (జనంసాక్షి) :** 38వ జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న తెలంగాణ కంటింజెంట్‌కి డిప్యూటీ చీఫ్ డిమిషన్‌గా వ్యవహరిస్తున్న కే మహేశ్వర్ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్ల బృందంతో పాటు మహేశ్వర్ కి టిపీసీసీ చీఫ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. పోటీల్లో ఆటగాళ్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. పాయింట్ల పట్టికలో తెలంగాణ ముందంజలో ఉండాలని కోరారు. ఉత్తరాఖండ్ లో ఈనెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు పోటీలు జరగనున్నాయి. రాష్ట్రం నుంచి 22 క్రీడలకు సంబంధించిన 218 మంది ఆటగాళ్లు ఆయా విభాగాల్లో పోటీపడబోతున్నారు. ఈ పోటీల కోసం 11 మంది ప్రభుత్వ ప్రతినిధుల బృందం ఆటగాళ్లతో కలిసి వెళ్లనుంది. 38 వ జాతీయ క్రీడల పోటీల్లో పాల్గొంటున్న తెలంగాణ కంటింజెంట్ బృందానికి ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# కుంభమేళాలో సన్యాసం తీసుకున్న నటి



**న్యూఢిల్లీ, జనవరి 25 (జనంసాక్షి) :** అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకుంది. జనవరి 24న మహాకుంభ మేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్ గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకోచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమత నందగిరిగా మార్చుకుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రతారగా వెలుగు వెలిగింది మమత కులకర్ణి. తాను నటించిన కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కూడా ప్రేమ శిఖరంతో పాటు మోహన్ బాబు హీరోగా వచ్చిన దొంగా పోలీస్ చిత్రంలో నటించింది ఈ భామ. అయితే సడన్‌గా తాను నటనకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది. ఇక 20 ఏండ్ల క్రితం నటనను వదిలేసి విదేశాల్లో వెళ్లి స్థిరపడింది మమత.. తాజాగా మహకుంభమేళలో కనపడడం.. సన్యాసం తీసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.


## తాగుబోతుల భర్తలను భరించలేక

# ఒక్కటైన ఇద్దరు మహిళలు

**గోరఖ్‌పూర్, జనవరి25 (జనంసాక్షి) :** భర్తలు పరమ తాగుబోతులు కావడంతో విసుగుచెందిన ఇద్దరు మహిళలు ఒక్కటయ్యారు. ఈ ఘటన యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగింది. కవిత అనే ఓ మహిళ.. గుంజా అలియాస్ బబ్లూ అనే మరో మహిళను పెళ్లాడింది. డియోరియోలో ఉన్న చోటీ కాశీ శివాలయంలో ఆ ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ ఇద్దరు మహిళల మధ్య పరిచయం ఏర్పడింది. అయితే భర్తలు తాగుబోతులు కావడంతో.. ఆ ఇద్దరు చాలా దగ్గరయ్యారు. తాగుబోతు భర్తల వల్ల ఇద్దరూ గృహహింసకు గురయ్యారు. ఆ బాధలు తట్టుకోలేక .. తమ మధ్య ఉన్న పరిచయాన్ని పరిణయంగా మార్చుకున్నారు. గుంజా అనే మహిళ.. పెళ్లి కుమారుడిలా మారింది. కవిత నుదిటిపై ఆమె సింధూరం పెట్టింది. దండలు మార్చుకున్నారు. గుడిలోనే ఏడు అడుగులు కూడా నడిచారు. తమ భర్తలు ఎప్పుడూ తాగి వచ్చి తమను వేధించేవారన్నారు. ఆ టెన్షన్ తట్టుకోలేక.. ప్రశాంతమైన ప్రేమ జీవితాన్ని గడపాలనుకుంటున్నట్లు ఆ మహిళలు తెలిపారు. ఓ జంటగా గోరఖ్‌పూర్‌లో జీవిస్తామన్నారు. త్వరలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకోనున్నారు. చాలా సాదాసీదాగా పెళ్లి జరిగినట్లు ఆలయ పూజారి ఉమా శంకర్ పాండే తెలిపారు.

## ఉపకార వేతనాలు చెల్లించాలని

# భిక్షాటనతో నిరసన




**ముధోల్, జనవరి 25 (జనం సాక్షి) :** మండల కేంద్రమైన ముధోల్ లోని గిర్వాణి, శ్రద్ధ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అధ్యాప కులు, విద్యార్థు లు ఉపకార వేతనాలు చెల్లించాలని శనివారం భిక్షాటనతో నిరసన తెలియ జేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్యను అందిస్తామని చెబుతూనే గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ నిలిపి వేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. దీంతో పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని నిలిపివేసిన ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాల ని డిమాండ్ చేస్తూ కళాశాల యాజ మాన్యం, ఆధ్యాపకులు, విద్యార్థులు భిక్షాటనతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిర్వాని డిగ్రీ కళాశాల డైరెక్టర్ బాలానంద్ దేశాయ్, ప్రిన్సిపల్ బాబురావు, శ్రద్ధ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మణ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల కోసమే గ్రామసభలు

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నల్లబెల్లి, జనవరి 25 (జనంసాక్షి):** స్థానిక సంస్థ ఎన్నికల కోసమే రేవంత్ రెడ్డి గ్రామ సభలు నిర్వహించి ప్రజలను మోసం చేస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. లబ్ధిదారులను తేల్చినప్పుడు గ్రామ సభలు ఎందుకు పెట్టారో చెప్పాలని నిలదీశారు. హామీలను ఎగవేతకు కుట్రలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. గ్రామ సభలకు బీఆర్ఎస్ పార్టీ ఎక్కడ ఆటంకం కలిగించలేదన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు కూలీ సహాయం పథకాలకు ఎంత మంది లబ్ధిదారులను గుర్తించారో చెప్పాలన్నారు. జనవరి 26 న ఎంతమంది లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇస్తారో ఇప్పటివరకు తెలపకపోవడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు.

# రోడ్డు భద్రతా నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి

- తప్పు చేస్తూ ఎదుటి వారు ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి) :** రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాలకు చోటు ఇవ్వద్దని, మన జీవితానికి మనమే భద్రత అని గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఉదయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3 కిమి రన్నింగ్ పోటీలు సాధన స్కూల్ నుండి ములుగు బస్టాండ్ యూటర్న్ నుండి సాధన స్కూల్ వరకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలని, సహజ సిద్ధమైన కూరగాయలను తీసుకోవాలని అన్నారు. తప్పులు చేస్తూ ఎదుటి వారి ప్రాణాలను తీసి హక్కు ఎవరికీ లేదని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ నియంత్రణ అలవర్చుకోవాలని సూచించారు. నేడు అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు తప్పు దారులలో వాహనాలను నడపటం, అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజులలో జిల్లాలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లా గిరిజన ప్రాంతంతో కూడి ఉందని, రోడ్డు భద్రత నియమావళిని పూర్తిగా అవగాహన చేసుకున్న అనంతరమే వాహనాలు నడపాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతా నియమావళిని పాటించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ తాను కళాశాల లో విద్యను అభ్యసిస్తున్న సమయంలో రోడ్డు నియమావళిని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నానని, ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని అన్నారు. జీవితం పోతే తిరిగి రాదని, రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాన్ని తీసుకోవద్దని వికలాంగులుగా మారవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370

# ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుచేసే వరకూ పోరాటం ఆగదు




మూడవరోజు నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయా గ్రామాల రైతులు

**రాజోలి, జనవరి 25 (జనంసాక్షి) :**

పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. పచ్చని పంట పొలాల నడుమ ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష మూడవరోజు కొనసాగించారు. పరిశ్రమ ఏర్పాటైతే తమ బతుకులే అగమ్యగోచరంగా మారుతాయని చుట్టూ పక్కల ఆయా గ్రామాల ప్రజలు ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం తమకు భవిష్యత్ లేకుండా చేస్తారని వాపోయారు. ప్రజల జీవనాధారం వ్యవసాయమేనని, వ్యవసాయ సాగుకు పర్యావరణానికి ముప్పుగా వాటిల్లనున్న ఇథానాల్ పరిశ్రమలను ప్రభుత్వం బేషరుతుగా రద్దు చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వంపై సమిష్టి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు**

**అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్**

**ఆరు మందిపై అక్రమ కేసులు ఎత్తివేయాల్సిందే.!**

ఇథనల్ కంపెనీ రద్దు కోసం పోరాటం చేస్తున్న సామాన్యులపై మహమ్మారి యాజమాన్యం కుట్రపూరితంగా అక్రమ కేసులు పెట్టారు. ఇటీవల కంటైనర్ల కోసం క్రేన్లు రావడంతో ఒక క్రేన్ ధ్వంసం చేశారని పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలెగ్జాండర్, ఎల్లప్ప, పవన్, దేవరం, ప్రవీన్, జయరాం రెడ్డి ఆరు మందిపై అక్రమ కేసులు పెట్టి సామాన్య ప్రజలకు ఇబ్బంది పెట్టడం చాలా దారుణమని, వెంటనే వారిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ రద్దు చేసేంతవరకు మా పోరాటలు ఆపమని, అవసరమైతే మా ప్రాణాలైనా త్యాగం చేస్తామని హెచ్చరించారు.

# లక్ష్యం దిశగా స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్ (జనంసాక్షి)**

జలమండలి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ- హైదరాబాద్ స్పెషల్ డ్రైవ్" కార్యక్రమం లక్ష్యం దిశగా సాగుతోంది. జలమండలి పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సిబ్బంది, అధికారులు సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు రోజూ చేపడుతున్నారు. ఒకవైపు రోజూ వారీగా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుకుంటూనే.. మరోవైపు స్పెషల్ డ్రైవ్ కు సంబంధించిన పనులు చేస్తున్నారు. ఈ ప్రోగ్రామ్ లో ఇప్పటిదాకా 19,688 ప్రాంతాల్లో పనులు నిర్వహించారు. అందులో 2561 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్, 2.03 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారు.

స్పెషల్ డ్రైవ్ పై ఫోకస్ పెట్టి క్రమంగా విధులు నిర్వర్తిస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులను ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ అభినందించారు. డాష్ బోర్డులో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇందులో ఏవైనా సమస్యలుంటే ఐటీ విభాగం అధికారుల సాయం తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల నూతన సీవరేజ్ పైపులైన్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. సిబ్బంది పనితీరు, స్పెషల్ డ్రైవ్ పురోగతిపై సంబంధిత సీజీఎంలు, డైరెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సూచించారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.

**సీఎం సూచనలతో పొడిగింపు..**

సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ- హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జలమండలి 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. గతేడాది అక్టోబర్ 2 న స్వయంగా ముఖ్యమంత్రి, రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ డ్రైవ్ ప్రారంభమైంది. మొదట 90 రోజుల గడువుతో ఈ డ్రైవ్ ను ప్రారంభించారు. డిసెంబర్ 31 నాటికి మంచి ఫలితాలు వచ్చాయి. దీర్ఘకాలిక సమస్యలు సైతం పరిష్కారం అయ్యాయి. రోజూవారీగా వచ్చే ఫిర్యాదులు 30 శాతం వరకు తగ్గాయి. ఈ విషయాల్ని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి.. జలమండలి సిబ్బంది, అధికారులను ప్రశంసించారు. బోర్డు పనితీరు మెచ్చుకున్న ఆయన.. ఈ డ్రైవ్ ను మరో 90 రోజులు పొడిగించాలని సూచించారు. దీంతో మరో 90 రోజుల పాటు డ్రైవ్ గడువును పొడిగించి డీ-సిల్టింగ్ పనులు నిర్వహిస్తున్నారు.



**కొనసాగుతున్న డీ-సిల్టింగ్ పనులు**

**ఇప్పటిదాకా 2561 కి.మీ పైపులైన్, 2.03 లక్షల మ్యాన్ హోళ్లు శుభ్రం**

**నిర్ణీత సమయంలో టార్గెట్ చేరుకోవాలన్న ఎండీ, ఈడీ**




# మానవత్వం చాటిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ (జనంసాక్షి)**

మంత్రి కొండా సురేఖ తన మానవీయ హృదయాన్ని మరోసారి చాటుకున్నారు. వరంగల్ లో ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొని హన్మకొండ వస్తున్న క్రమంలో జక్కలొద్ది క్రాస్ రోడ్డు (ఉర్సు గుట్ట) వద్ద యాక్సిడెంట్ జరగడంతో వెంటనే తన కాన్వాయ్ ని ఆపి, కాన్వాయ్ లోని పోలీసు వాహనంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను ఎంజిఎం హాస్పిటల్ కు పంపించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎంజిఎం సూపరిండెంట్ కు ఫోన్ లో ఆదేశాలు జారీ చేశారు.

# సకలమ్మ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం

**ఖమ్మం (జనంసాక్షి)**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్క చీటి సకలమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే రాజ్యసభలో తన సహచర సభ్యులు దీవకొండ దామోదర్ రావుతో కలిసి మేడ్చల్ మండలం మునీరాబాద్ సుభిషి ఫారెస్ట్ ఏడ్జ్ విల్లాస్ వెళ్లి సకలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సకలమ్మ కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావులు పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి రవిచంద్ర, దామోదర్ రావులు ఆమె అంతిమయాత్రలో పాల్గొని, అంత్యక్రియలకు హాజరై సకలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ మద్దతు

**హైదరాబాద్ (జనంసాక్షి)**




మేడ్చల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ సహకారంతో స్కూల్ బస్సు వచ్చింది. వారి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ట్రస్ట్ డైరెక్టర్ తేజస్వినికి స్కూల్ బస్సును అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ.. ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ 2006లో ఏర్పాటై విద్య, ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఇది ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, వృద్ధాశ్రమాలు, హాస్టల్ భవనాల నిర్మాణం మొదలగు ప్రాజెక్టులకు మద్దతునిచ్చింది. నిరుపేదలకు ఉచితంగా విద్య, ఆహారం మరియు బట్టలు అందించడంలో ఉదాత్తమైన కారణాన్ని చేపట్టినందుకు స్ఫూర్తి ఫౌండేషన్‌ను పునీత్ కుమార్ అభినందించారు. ఎల్ఐసీ వారి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి స్ఫూర్తి ఫౌండేషన్‌తో అనుబంధం కలిగి ఉండటం సంతోషంగా ఉంది. పాఠశాలలో 180 మంది విద్యార్థులు ఉండగా అందులో 60 మంది అనాథలు క్యాంపస్‌లోనే ఉంటున్నారని స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వుయ్యూరి శ్రీవ్యాల్ తెలిపారు. ట్రస్ట్ విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ, యూనిఫాం, షూలను ఉచితంగా అందజేస్తోంది. ఇప్పుడు ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా పాఠశాల బస్సు అందినందున, వారు రవాణా సౌకర్యాన్ని కూడా ఉచితంగా అందిస్తారు. పాఠశాలలో లైబ్రరీ, ప్లే గ్రౌండ్, కంప్యూటర్ ల్యాబ్‌తో సహా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ట్రస్ట్ సమీపంలోని గ్రామాల్లోని పేదల తల్లిదండ్రులకు వారి పిల్లలను వారి పాఠశాలకు పంపడానికి కౌన్సెలింగ్ చేపట్టింది. ఈ రెండు దశాబ్దాలలో తమ విద్యార్థులు అనేక మంది వివిధ సంస్థల్లో ఉన్నత స్థానాలను ఆక్రమించి తమ ఫౌండేషన్‌కు ఖ్యాతి తెచ్చారని శ్రీవ్యాల్ తెలియజేశారు. తమ అభ్యర్థనను అంగీకరించి పాఠశాల బస్సును ఆమోదించినందుకు ఎల్ఐసికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసికి చెందిన జిబివి రామయ్య, జి మధుసూధన్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# బంగారం 83,000



బంగారం భగభగమండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మరో శిఖరానికి చేరుకున్నది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ ఏకంగా రూ.83 వేల మైలురాయిని అధిగమించింది.

బంగారం భగభగమండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మరో శిఖరానికి చేరుకున్నది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ ఏకంగా రూ.83 వేల మైలురాయిని అధిగమించింది. ఈ చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులతో దేశీయంగా డిమాండ్ ఊపందుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.

# మన రాజ్యాంగమే మన బలం.. అందరం గౌరవించుకోవాలి




సింగరేణి భవన్ సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతి ఏర్పాటు కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్

**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి )**

76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపరచడం జరిగింది. దీన్ని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని, అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మాక్ పోలింగ్

**కూసుమంచి, (జనంసాక్షి):**





జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలు, సహకారం, సమాజం పట్ల బాధ్యత మొదలైన విలువలు పట్ల అవగాహన కల్పించేందుకు కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో శనివారం నిర్వహించిన మాక్ పోలింగ్ ఆకట్టుకుంది. విద్యార్థులంతా ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. సాధారణ ఎన్నికల మాదిరిగా ఓటర్ లిస్ట్ ప్రకటించి, తరగతి ఆయా సెక్షన్లకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ ముద్రించడం, పోలింగ్ ఏజెంట్ల ఏర్పాటు, పోలింగ్ అధికారి, అసిస్టెంట్ పోలింగ్ అధికారుల నియామకంతో సాధారణ ఎన్నికలకు ఏ మాత్రం తీసిపోకుండా ఎన్నిక నిర్వహించారు. సాధారణ ఎన్నికల నిర్వహణలో తీసుకునే జాగ్రత్తలు, ఏర్పాట్లు, సిబ్బంది మొత్తం ప్రక్రియ కొనసాగించి ఎలక్షన్ కొనసాగించడంతో సాధారణ ఎన్నికలలో పోలింగ్ పై పూర్తి అవగాహన కలిగినట్లయింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా విద్యార్థులతో నామినేషన్లు దాఖలు చేయడం, ఉపసంహరణ నిర్వహించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ అధికారులుగా విద్యార్థులు విధులు నిర్వహించారు.రెండు రోజుల పాటు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల అధికారులు నామినేషన్లు పరిశీలించారు. పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. ఈ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులు ఓటరుగా, అభ్యర్థులుగా మారి ప్రచారం నిర్వహించే విధానాన్ని వివరించారు. దీని ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి నట్లైంది. విద్యార్థులు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం చాలా బాగుందని తెలియజేశారు . మధ్యాహ్న కౌటింగ్ నిర్వహించారు. స్కూల్ లీడర్ గా కల్యాణి,గర్ల్స్ లీడర్ గా శ్రావణి గెలుపొందారు. విజేతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు అని భవిష్యత్తులో ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా మాక్ పోలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

**ఉత్సాహంగా పాల్గొన్న గ్లోబల్ రెయిన్ బో విద్యార్థులు**

**ఓటింగ్ పై అవగాహన కోసమే మాక్ పోలింగ్**

**పాఠశాల కరస్పాడెంట్ ఎర్షాద్ అహ్మద్**